# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

prajakshetram.in



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా

రిపోర్టర్లు కావలెను

అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును

ప్రజాక్షేత్రం PRAJA KSHETRAM

కాల్ : 9177920459



సంపుటి - 01 | సంచిక - 221 | హైదరాబాద్ | ఆదివారం | 24- 11 -2024 | పేజీలు - 6 | వెల.4/-


# రెండు రాష్ట్రాల్లోనూ అధికారం యధాతథం

- మహారాష్ట్రలో మహాయుతి కూటమిదే అధికారం
- జార్ఖండ్‌లో మళ్లీ సత్తా చాటిని హేమంత్ సోరెన్
- జార్ఖండ్‌లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తారుమారు





**న్యూఢిల్లీ,నవంబర్23ప్రజాక్షేత్రం:**

మహారాష్ట్ర, ఝార్ఖండ్ శాసనసభల ఎన్నికల ఫలితాలు శనివారం వెల్లడయ్యాయి. మహారాష్ట్రలో అధికార మహాయుతి కూటమి అఖండ విజయం సాధించింది. ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి కనీస పోటీ ఇవ్వలేకపోయింది. అటు ఝార్ఖండ్‌లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు భిన్నంగా జేఎంఎం కూటమి జోరు ప్రదర్శించింది. ఈ క్రమంలో ఈ రెండు పార్టీలు మరోమారు ప్రభుత్వాలను ఏర్పాటు చేయడం ఖాయమైంది. మహారాష్ట్రలోని నాగ్‌పుర్ సౌత్ వెస్ట్‌లో భాజపా అభ్యర్థి, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ ఆధిక్యంలో ఉన్నారు. బారామతిలో ఎన్సీపీ అభ్యర్థి అజిత్ పవార్ ముందంజలో కొనసాగుతున్నారు. వర్లీలో శివసేన (యూబీటీ) అభ్యర్థి ఆదిత్య ఠాక్రే ఆధిక్యంలో ఉన్నారు. కోప్రిలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే ముందంజలో కొనసాగుతున్నారు. ఇప్పటి వరకు వెలువడిన ఫలితాల సరళి ప్రకారం.. మహారాష్ట్రలో మహాయుతి కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సీట్లను దక్కించుకుని భారీ మెజార్టీ దిశగా సాగుతోంది. ప్రస్తుతం ఈ కూటమి 153 స్థానాల్లో గెలిచి, మరో 75 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. అటు ప్రతిపక్ష మహావికాస్ అఘాడీ కూటమి 30 స్థానాల్లో విజయం సాధించి, 24 స్థానాల్లో ముందంజలో ఉంది. మహారాష్ట్రలో మొత్తం 288 శాసనసభ స్థానాలుండగా.. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు 145 ఎమ్మెల్యేలు అవసరం. ఝార్ఖండ్‌లో జేఎంఎం కూటమి 32 స్థానాల్లో విజయం మిగతా 2లో..

# హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ జోరు

- అక్టోబర్‌లో 20 శాతం పెరిగిన రిజిస్ట్రేషన్లు



**హైదరాబాద్,నవంబర్23ప్రజాక్షేత్రం:**

హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ రంగం పుంజుకుంటుంది. గడచిన ఆరు నెలల్లో దేశంలోని ఏడు ప్రధాన నగరాల్లో హైదరాబాద్ స్థిరాస్తి మార్కెట్ బలమైన వృద్ధిని కనబరిచిందని స్థిరాస్తి కన్సల్టెన్సీ సంస్థ నైట్ ఫ్రాంక్ ఇండియా నివేదిక తెలిపింది. అక్టోబర్‌లో హైదరాబాద్ లో స్థిరాస్తి రిజిస్ట్రేషన్లు 20 శాతం పెరిగాయని, రియల్ ఎస్టేట్ మార్కెట్ కార్యకలాపాలలో చెప్పుకోదగ్గ పెరుగుదలను కనిపించిందని ఈ సంస్థ సర్వే రిపోర్టు తెలిపింది. అక్టోబర్ నెలలో మొత్తం 5,985 రెసిడెన్షియల్ యూనిట్లు విక్రయించారు. రూ. 3,617 కోట్ల గృహాల అమ్మకాలు జరిగాయని సర్వే తెలిపింది. హైదరాబాద్ నగరంలో నివాస ప్రాపర్టీ లావాదేవీలలో ఏడాదికి 14 శాతం పెరుగుదల నమోదు అవుతున్నట్లు నైట్ ఫ్రాంక్ సంస్థ తెలిపింది. ఆగస్టు, సెప్టెంబరులో రియల్ ఎస్టేట్ మిగతా 2లో...

# అత్యంత ధనవంతుడిగా ఎలాన్ మస్క్

- 334.3 బిలియన్ డాలర్ల నికర సంపదతో రికార్డు



**న్యూఢిల్లీ,నవంబర్23ప్రజాక్షేత్రం:**

ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ సంపద పెరిగింది. 334.3 బిలియన్ డాలర్ల నికర సంపదతో అత్యంత ధనవంతుడిగా రికార్డులకెక్కారు. టెస్లా షేర్లు పెరుగుదల నేపథ్యంలో ఆయన ఆదాయం మరింత మిగతా 2లో...

# నా ప్రజలను ఇబ్బంది పెట్టను..

- అది ఫార్మాసిటీ కాదు ఇండస్ట్రియల్ పార్క్
- వామపక్ష నేతలతో సీఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ
- మ్యూనిస్టు పార్టీల నేతలతో సచివాలయంలో భేటీ
- రైతులకు అవగాహన కల్పించే సదస్సు
- ఈనెల 30న మహబూబ్‌నగర్‌లో రైతు సదస్సు ఏర్పాటు
- అధునాతన సాగు పద్ధతులపై అవగాహన
- సదస్సులో కొత్త వంగడాలు, ఆయిల్ ఫామ్ కంపెనీల ఆవిష్కరణలు
- వ్యవసాయ శాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష



**హైదరాబాద్,నవంబర్23ప్రజాక్షేత్రం:**

లెగచర్ల ఘటన నేపథ్యంలో కమ్యూనిస్టు పార్టీల నేతలు సీఎం రేవంత్ రెడ్డితో సచివాలయంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లగచర్లలో తాము పర్యటించి పరిశీలించిన విషయాలను సీఎం దృష్టికి తీసుకునివెళ్లారు. అక్కడ రెండు పంటలు పండే భూములు ఉన్నాయని సీఎంకు చెప్పారు. రైతులను ఇబ్బంది పెట్టవద్దని అన్నారు. రైతుల తరఫున వినతీపత్రాన్ని అందజేశారు. దీంతో సొంత నియోజకవర్గ ప్రజలను నేనే ఎందుకు ఇబ్బంది పెడతానని సీఎం వారితో చెప్పారు. కొడంగల్ ఓ ఏర్పాటు చేసేది ఫార్మాసిటీ కాదని, ఇండస్ట్రియల్ కారిడార్ అని వివరించారు. నియోజకవర్గంలోని యువత, మహిళలకు ఉపాధి కల్పించడమే తన ఉద్దేశమని తెలిపారు. కాలుష్య రహిత పరిశ్రమలే ఏర్పాటు చేస్తామని, భూసేకరణ పరిహారం పెంపును పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. లగచర్లలోని భూములనే తీసుకోవాలని లేదని ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని తెలిపారు. రైతుల బాధలు తనకు తెలుసని, తను కూడా రైతు కుటుంబం నుండే వచ్చానని అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా చాలా వెనకబడిందని యువతకు ఉపాధి లేక ఇబ్బంది పడుతున్నారని మిగతా 2లో..

## ముమ్మరంగా కొనసాగుతోన్న కులగణన సర్వే

- జనగాం, ములుగు జిల్లాలలో వంద శాతం సర్వే పూర్తి



**హైదరాబాద్,నవంబర్23ప్రజాక్షేత్రం:**

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కులగణన రాష్ట్ర వ్యాప్తంగా ముమ్మరంగా కొనసాగుతోంది.. ఈ కులగణన సర్వేలో భాగంగా సామాజిక, ఆర్థిక, విద్యా, ఉద్యోగ, రాజకీయ వివరాలను సేకరిస్తున్నారు. ఈ సమగ్ర ఇంటింటి సర్వేలో మొత్తం 1,16,41,017 మిగతా 2లో...

## రైతలు పక్షాన పోరాటానికి జైలు

- పట్నం మహేందర్ రెడ్డికి కెటిఆర్ పరామర్శ
- రేవంత్ తప్పలను ప్రజలు లెక్కిస్తున్నారని వ్యాఖ్య




**హైదరాబాద్,నవంబర్23ప్రజాక్షేత్రం:**

బలహీనవర్గాల రైతుల తరఫున పోరాటం చేసిన పాపానికి మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి జైల్లో గడపాల్సి వస్తోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. చర్లపల్లి జైలులో ఉన్న నరేందర్‌రెడ్డితో ములాఖత్ అనంతరం ఆయన మీడియాతో మిగతా 2లో...

## ఒకే రోజున గ్రూప్-2, ఆర్ఆర్బీ పరీక్షలు

- గ్రూప్-2 పరీక్షను వాయిదా వేయాలని డిమాండ్



**హైదరాబాద్,నవంబర్23ప్రజాక్షేత్రం:**


తెలంగాణ గ్రూప్-2 పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. డిసెంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు నిర్వహించనున్నారు. అయితే గ్రూప్-2 సర్వీస్ పరీక్ష తేదీనే రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు పరీక్ష నిర్వహిస్తోంది. ఆర్ఆర్బీ జూనియర్ ఇంజినీర్ పోస్టుల భర్తీకి డిసెంబర్ 16న పరీక్ష నిర్వహించనున్నారు.అయితే ఒకే రోజు రెండు పరీక్షలు ఉండడంతో ఏ పరీక్షకు మిగతా 2లో...

## మహాయుతి కూటమికి నరేంద్ర మోదీ అభినందనలు


2 లో

## మహారాష్ట్రలో కాంగ్రెస్‌ను తిప్పికొట్టారు

- తెలంగాణలోనూ వ్యతిరేకత వస్తోంది: బండి


2 లో

## ఆస్పత్రుల్లో ఫైర్ సేఫ్టీ తప్పనిసరి

- యూపి ఘటనతో అప్రమత్తం అయిన ప్రభుత్వం
- అధికారులకు స్పష్టమైన ఆదేశాలించిన దామోదర


2 లో

ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
ఆదివారం 24 నవంబర్ 2024

# కొండగల్ ప్రజలను నేనెప్పుడూ ఇబ్బంది పెట్టను

## - సీఎం రేవంత్ రెడ్డి..



హైదరాబాద్ నవంబర్ 23 (ప్రజాక్షేత్రం):

కొడంగల్‌లో ఏర్పాటు చేసేది ఫార్మా సిటీ కాదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. ఆ ప్రాంతంలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేస్తున్నట్లు రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఆ నియోజకవర్గంలో యువత, మహిళలకు ఉపాధి కల్పించడమే తన ఉద్దేశమని సీఎం ఉద్ఘాటించారు. కొడంగల్ ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధి తన బాధ్యతని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సొంత నియోజకవర్గ ప్రజలను తానెందుకు ఇబ్బంది పెడతానంటూ చెప్పుకొచ్చారు. కాలుష్య రహిత పరిశ్రమలే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. భూసేకరణ పరిహారం పెంపును పరిశీలిస్తామని వెల్లడించారు. లగచర్ల ఘటనపై తనకు వినతిపత్రం ఇచ్చేందుకు సచివాలయానికి వచ్చిన వామపక్ష నాయకులతో సీఎం రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు.

### సీఎంతో భేటీ..



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కలిశారు. వారితోపాటు పలువురు వామపక్ష పార్టీల నేతలు సైతం సచివాలయంలో రేవంత్ రెడ్డితో సమావేశం అయ్యారు. ఇటీవల లగచర్ల గ్రామంలో లెఫ్ట్ పార్టీల నిజనిర్ధారణ కమిటీ బృందం పర్యటించింది. గ్రామస్థులతో మాట్లాడిన నేతలు దాడి ఘటనపై వివరాలు సేకరించారు. ముఖ్యమంత్రితో భేటీ సందర్భంగా నిజనిర్ధారణ రిపోర్టును రేవంత్ రెడ్డికి వామపక్షాల నేతలు వివరించారు. గ్రామస్థులతో మాట్లాడిన వివరాలు, అక్కడి ప్రజలు ఏం కోరుకుంటున్నారు, దాడికి దారి తీసిన అంశాలు తదితర విషయాలపై రిపోర్టును సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా వారికి రేవంత్ రెడ్డి ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం బయటకు వచ్చిన వామపక్షాల నేతలు మీడియాతో మాట్లాడారు.

### భూములు లాక్కోవద్దు..

ఈ సందర్భంగా తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ.. "లగచర్ల గ్రామాన్ని సందర్శించాం. రైతులతో మాట్లాడాం. వాస్తవాలు, పరిస్థితులను తెలుసుకున్నాం. సీఎం రేవంత్ రెడ్డిని కలిసి ఘటనకు సంబంధించి నిజాలు వివరించాం. రైతుల భూములు లాక్కోవద్దని, పరిస్థితులు చక్కదిద్దాలని సీఎంకు చెప్పాం. గ్రామంలో పోలీస్ క్యాంపులు ఎత్తివేయాలని కోరాం. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. మా ముందే కలెక్టర్‌కు ఫోన్ చేసి ఆదేశాలు జారీ చేశారు. ఇందుకు ఆయనకు ధన్యవాదాలు. ఇండస్ట్రియల్ పార్క్ పెట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు. అది కాలుష్యం వెదజల్లే ఫార్మా కంపెనీ కాదని తెలిపారు. అక్కడ భూములు బలవంతంగా తీసుకోవద్దని మేము కోరాం. సీలింగ్ లేదా ఇతర భూములు తీసుకోవాలని చెప్పాం. దానికి సీఎం సానుకూలంగా స్పందించారు. కమ్యూనిస్టులం మరోసారి అక్కడ పర్యటిస్తాం. ప్రజలకు భరోసా ఇస్తాం" అన్నారు.

### కొత్త పాలసీ ప్రకటించాలి..

లెఫ్ట్ పార్టీలు లగచర్ల గ్రామానికి వెళ్లేందుకు అవకాశం ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ధన్యవాదాలు తెలిపారు. సీఎం కిందిస్థాయి నుంచి వచ్చిన నేత కాబట్టి తమ మాటలకు సానుకూలంగా స్పందించారని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ.. "అక్కడ ఫార్మా కంపెనీ పెట్టడం లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అందుకోసం భూములు తీసుకోవడం లేదనీ చెప్పారు. రైతులు అంగీకరిస్తేనే భూములు సేకరించాలి. మల్లన్న సాగర్ నిర్వాసితులకు ఇప్పటికీ న్యాయం జరగలేదు. నిర్వాసితుల పాలసీని మార్చాలి. భూమికి భూమి ఇచ్చే విధంగా పాలసీ ఉండాలి. అసెంబ్లీ సమావేశాలలో పాలసీ ప్రకటించాలని కోరుతున్నాం" అని చెప్పారు.

# హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ జోరు

మెదటిపేజీ తరువాయి

అమ్మకాలు క్షీణించాయని, అయితే అక్టోబర్ బలమైన రికవరీ సాధించినట్లు నైట్ ఫ్రాంక్ సంస్థ తెలిపింది. ఆగస్టులో 27 శాతం, సెప్టెంబరులో 24 శాతం రియల్ ఎస్టేట్ విక్రయాలు క్షీణించాయి. అక్టోబర్‌లో 20 శాతం స్థిరాస్తి మార్కెట్ పుంజుకున్నట్లు సర్వేలో స్పష్టమైంది. అక్టోబర్ నెలలో రంగారెడ్డి 43 శాతం, మేడ్చల్-మల్కాజిగిరి 41 శాతం, హైదరాబాద్ 16 శాతం ఆస్తి రిజిస్ట్రేషన్లు జరిగాయని నైట్ ఫ్రాంక్ సంస్థ తెలిపింది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో ఇండ్ల విక్రయాలు బలంగా ఉన్నాయి. 59 శాతం గృహాలు రూ. 50 లక్షల కంటే తక్కువ ధరకు విక్రయించారు. అలాగే ప్రీమియం ఇళ్ల కొనుగోలుపై వినియోగదారుల ఆసక్తి పెరుగుతున్నట్లు నివేదిక పేర్కొంది. అలాగే రూ. 1 కోటి కంటే ఎక్కువ ధర ఉన్న ఆస్తుల విక్రయాలు గత ఏడాదితో పోలిస్తే 36 శాతం పెరిగాయి. దీంతో పాటు పెద్ద ఇళ్లకు అంటే 2 వేల చదరపు అడుగుల కంటే ఎక్కువ విస్తీర్ణం ఇండ్లకు డిమాండ్ పెరిగిందని ఈ సంస్థ తెలిపింది. వీటి రిజిస్ట్రేషన్లలో 12 శాతం పెరిగిందని పేర్కొంది. ఇది గత సంవత్సరంలో 11 శాతంగా ఉందని వెల్లడించింది. హైదరాబాద్‌లో రెసిడెన్సియల్ ప్రాపర్టీల సగటు ధర కూడా అక్టోబర్‌లో 7 శాతం పెరిగింది. సంగారెడ్డిలో 13 శాతం పెరుగుదలలో నమోదైంది. ఆగస్టు నెలలో హైదరాబాద్‌లో 6439 ఇళ్ల రిజిస్ట్రేషన్లు జరిగాయి. వీటి విలువ రూ.4043 కోట్లు. గతేడాదితో పోలిస్తే రిజిస్ట్రేషన్లు 17 శాతం పెరిగాయి. ఈ ఏడాది జనవరి నుంచి ఆగస్టు వరకు 8 నెలల్లో 54,483 ఇండ్ల రిజిస్ట్రేషన్లు జరిగాయని నైట్ ఫ్రాంక్ నివేదిక పేర్కొంది. తాజా లెక్కలతో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ జోరు తగ్గలేదని అర్థమవుతోంది గడచిన ఆరు నెలల్లో దేశంలోని ఏడు ప్రధాన నగరాల్లో హైదరాబాద్ నగర స్థిరాస్తి మార్కెట్ బలమైన వృద్ధిని కనబరిచిందని ప్రముఖ స్థిరాస్తి కన్సల్టెన్సీ అన్ రాక్ ప్రకటించింది. 2023 - 2024 ప్రథమార్థంతో పోల్చితే 2024 - 25 మొదటి ఆరు నెలల్లో ఇళ్ల ధరలు 37 శాతం పెరిగాయని అన్ రాక్ విశ్లేషించింది.

## ముమ్మరంగా కొనసాగుతోన్న

# కులగణన సర్వే

మెదటిపేజీ తరువాయి

నివాసాలు గుర్తించ గా, నిన్నటి వరకు 1,01,40,767 నివాసాలలో సర్వే పూర్తి చేసి 87.1 శాతం సాధించింది. జనగాం, ములుగు జిల్లాలలో ఇప్పటికే వంద శాతం సర్వే పూర్తయింది. మెదక్, నల్గొండ జిల్లాలో 99.9 శాతంతో పూర్తి కావొ స్తుంది. మిగతా 23 జిల్లాలలో జోగులాంబ గద్వాల్, జగిత్యాల, యాదాద్రి భువనగిరి, కామారెడ్డి, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిజామా బాద్, రాజన్న సిరిసిల్ల, మహబూబ్ నగర్, ఖమ్మం, నారాయణపేట, మహ బూబాబాద్, ఆదిలాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, వనపర్తి, సూర్యాపేట, కరీంనగర్, భద్రాద్రి కొత్తగూడెం, నాగర్ కర్నూల్, నిర్మల్, వరంగల్, సిద్దిపేట 90 శాతం పైగా సర్వే పూర్తయింది. రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, హన్మకొండ జిల్లాలో కూడా 80 శాతానికి పైగా సర్వే పూర్తయింది. అదేవిధంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 75.1 శాతం సర్వే పూర్తయింది. ఇక గ్రేటర్ హైదరాబాద్ (జిహెచ్ఎంసీ) పరిధిలో కూడా సర్వే ముమ్మరంగా కొనసాగుతుంది. జిహెచ్ఎంసీ పరిధిలో 25,05,517 నివాసాలు సర్వే చేయాల్సి ఉండగా నేటివరకు 16,37,563 నివాసాలు సర్వే పూర్తి చేశారు.. ఇప్పటివరకు 65.4 శాతం పూర్తియినట్లు అధికారులు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ సర్వేలో మొదటినుంచి ఎన్నో అనుమానాలు విమర్శలు ఉన్నా.. ఈ కార్యక్రమం సజావుగా సాగుతోంది. అయితే.. కొన్ని చోట్ల ప్రభుత్వ ఉద్యోగులు కాకుండా ప్రైవేటు వ్యక్తులు కుటుంబాల వివరాలు సేకరిస్తున్నారని దీనివల్ల ప్రజల సమాచారంపై భద్రత ఎక్కడుందని ప్రచారం సాగింది. మరికొన్ని చోట్ల సమగ్ర కుటుంబ సర్వేకి సంబంధించిన పత్రాలు రోడ్డుమీద పడేసిన సంఘటనలు.. మరోచోట ఎన్యుమరేటర్లు ఫిల్ చేసిన అప్లికేషన్స్ రోడ్డు మీద పడిసిన ఘటనలు, దానికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో చెక్కర్లు కొట్టాయి.. ఏదిఏమైనప్పటికీ ప్రభుత్వం అనుకున్నట్టు ఈనెలాఖరులోపు సమగ్ర కుటుంబ సర్వే పూర్తి చేసే దిశగా ప్రభుత్వం ఓ ప్రణాళికతో ముందుకు సాగుతోంది..

# నా ప్రజలను ఇబ్బంది పెట్టను..

మెదటిపేజీ తరువాయి

సీఎం కమ్యూనిస్టుల నేతలకు చెప్పారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకే పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. భూముల సేకరణలో మార్పులు చేస్తామని స్పష్టం చేశారు. వామపక్ష నేతలు ఇచ్చిన రిపోర్టును పరిశీలిస్తామని సీఎం తెలిపారు. మరోవైపు ప్రతిపక్షాలు ప్రభుత్వం కుట్ర చేస్తున్నాయని నేతల మధ్య చర్చ జరిగినట్టు తెలుస్తోంది.

### రైతులకు అవగాహన కల్పించే సదస్సు

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఈనెల 30న మహబూబ్ నగర్‌లో రైతు సదస్సును ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. సదస్సులో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులు అంతా పాల్గొనేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఒక సభలా కాకుండా రైతులకు అవగాహన కల్పించే సదస్సులా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సదస్సులో వ్యవసాయంలో వచ్చిన అధునాతన సాగు పద్ధతులకు సంబంధించి స్టాల్స్ ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. వ్యవసాయ యూనివర్సిటీ అభివృద్ధి చేసిన కొత్త వంగడాలు, ఆయిల్ ఫామ్ కంపెనీల కొత్త ఆవిష్కరణలను రైతుల ముందు ఉంచాలని చెప్పారు. ఎలక్ట్రిక్ ట్రాక్టర్లు, ముందులు కొట్టేందుకు డ్రోన్లు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను సైతం ప్రదర్శించాలని అన్నారు. 30న జరిగే ఈ సభకు అప్పటికప్పుడు వెళ్లి వచ్చేలా కాకుండా మూడు రోజుల పాటూ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నెల 28వ తేదీ నుండి స్టాల్స్ ను ఏర్పాటు చేయాలని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 23 లక్షల మంది రైతులకు రుణమాఫీ జరిగిందని అధికారులు సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. ఆధార్ నంబర్ తప్పుగా ఉండటం, బ్యాంక్ ఖాతాల్లో పేర్లు తప్పుగా ఉండటం లాంటి కారణాల వల్ల కొంతమందికి మాత్రం మాఫీ జరగలేదని తెలిపారు. సమావేశంలో వ్యవసాయ మంత్రి తుమ్మల, అధికారులు పాల్గొన్నారు. మరోవైపు ఈరోజునే ఇరిగేషన్ అధికారుల తోనూ సీఎం సమావేశం అయ్యారు. జంట నగరాల తాగునీటి అవసరాల కోసం 20 టీఎంసీల గోదావరి నీటిని తరలింపు అంశంపై జూబ్లిహిల్స్‌లోని తన నివాసంలో రేవంత్ రెడ్డి నీటి పారుదల శాఖ, జలమండలి అధికారులతో చర్చించారు. తెలంగాణ కోర్ అర్బన్ రీజన్ హైదరాబాద్ ప్రజల తాగునీటి అవసరాల కోసం 20 టీఎంసీల గోదావరి నీటిన తరలించడానికి సంబంధించి సమగ్ర నివేదిక తయారు చేయాలనిఅధికారులను ఆదేశించారు.

# రైతలు పక్షాన పోరాటానికి జైలు

మెదటిపేజీ తరువాయి

మాట్లాడారు. '30 మంది అమాయక రైతులను జైల్లో పెట్టారు.. వాళ్ల కోసం పోరాటం చేయండి. ఫార్మా విలేజ్‌ను ప్రజలపై రుద్దుతున్నారని.. అక్కడి పేదల పక్షాన పోరాడాలని ములాఖత్ సందర్భంగా పట్నం నరేందర్‌రెడ్డి చెప్పారు. భూములు ఇవ్వం అన్నందుకు.. కాంగ్రెస్ కార్యకర్తలు ఇష్టం వచ్చినట్టు అరాచకాలు చేస్తున్నారు. కొడంగల్‌లో సర్పంచ్‌గా పనిచేసిన వ్యక్తి.. కాంగ్రెస్ పాలనలో అవమానం భరించలేక ఆత్మహత్య చేసుకున్నారు. ఆయన ఇంటికి అడ్డంగా గోడ కట్టి దారి లేకుండా చేస్తే అవమానం భరించలేక క్షోభతో బలవన్మరణానికి పాల్పడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డి చక్రవర్తి, నియంత కాదు. సొంత నియోజకవర్గమైతే అదేమైనా మీ సామ్రాజ్యమా నాడు శిశుపాలుని పాపాలు లెక్క పెట్టినట్టు.. నేడు రేవంత్ పాపాలను ప్రజలు లెక్క పెడుతున్నారు. భూ కుంభకోణాలు, ఫార్మా విలేజ్ పేరిట దౌర్జన్యాలు చేస్తున్నారు. తమ భూములను ప్రభుత్వం దౌర్జన్యంగా గుంజుకుంటే ఇవ్వబోమన్న ఒకే ఒక్క మాటకి.. 30 మందికి పైగా రైతులు జైళ్లలో మగ్గుతున్నారు. వారి కుటుంబాలకు మేం ఒక్కటే చెబుతున్నాం.. మీరు భయపడాల్సిన అవసరం లేదు.. మీ వెనక కేసీఆర్ ఉన్నారు. తప్పకుండా న్యాయం, ధర్మం గెలుస్తుంది. రేవంత్ రెడ్డికి రాజకీయ భవిష్యత్తు లేకుండా గుణపాఠం చెప్పాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

# మహారాష్ట్రలో కాంగ్రెస్‌ను తిప్పికొట్టారు

కరీంనగర్,నవంబర్23ప్రజాక్షేత్రం:

తెలంగాణలో ప్రజా తిరుగుబాటు రాబోతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజలు కాంగ్రెస్ పాలన పట్ల విసుగు చెందారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బీజేపీ యుద్ధం ప్రకటించబోతోందన్నారు. మహారాష్ట్రలో ఎన్ని అబద్దాలు ప్రచారం చేసినా కాంగ్రెస్ కూటమిని నమ్మలేదన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల నేపథ్యంలో కరీంనగల్‌లో మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ కూటమి ముక్కలు కావడం ఖాయమన్నారు. తెలంగాణలోనూ కాంగ్రెస్ పార్టీలో లుకలుకలు మొదలుకాబోతున్నాయని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆ పార్టీ ఎమ్మెల్యేలే కూలుస్తారని స్పష్టం చేశారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా మహారాష్ట్రలో పట్టిన గతే పడుతుంది. ఎందుకంటే ఒక్క హామీలను అమలు చేయలేదు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను ఎప్పుడు అమలు చేస్తారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.

# ఒకే రోజున గ్రూప్-2, ఆర్ఆర్బీ పరీక్షలు

మెదటిపేజీ తరువాయి

హాజరవ్వాలో అని అభ్యర్థుల్లో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రూప్-2, ఆర్ఆర్బీ జేఈ రెండు పరీక్షలకు దరఖాస్తు చేసిన అభ్యర్థులు ఉన్నారు. ఈ నేపథ్యంలో రెండు పరీక్షలలో ఒకటి వదులుకోవాల్సి వస్తోందని అభ్యర్థులు వాపోతున్నారు. రెండు పరీక్షల్లో ఏదోకటి వాయిదా వేయాలని రైల్వే శాఖతో పాటు టీజీపీఎస్సీని కోరుతున్నారు.టీజీపీఎస్సీ గ్రూప్-2 పోస్టుల భర్తీకి వచ్చే నెల 15,16 తేదీల్లో రాత పరీక్షలు నిర్వహించనున్నట్లు షెడ్యూల్ విడుదల చేసింది. గ్రూప్-2 పరీక్షలకు డిసెంబర్ 9న హాల్ టికెట్లు వెబ్?సైట్?లో అందుబాటులో ఉంచనున్నారు. గ్రూప్-2 పరీక్ష పూర్తి టైమ్ టేబుల్, సూచనలను టీజీపీఎస్సీ వెబ్?సైట్?లో ఉంచింది. గ్రూప్-2 పేపర్-1 ను డిసెంబరు 15వ తేదీ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నారు. అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2 నిర్వహిస్తారు. డిసెంబరు 16వ తేదీ పేపర్?3, 4 పరీక్షలు నిర్వహించనున్నారు. గ్రూప్-2 ప్రతి పేపరులో 150 ప్రశ్నలు 150 మార్కులకు నిర్వహించనున్నారు. అభ్యర్థులకు హాల్?టికెట్లు డౌన్?లోడ్? సమయంలో ఏవైనా సాంకేతిక ఇబ్బందులు వస్తే 040-23542185 లేదా 040-23542187 నంబర్లకు సంప్రదించాలని టీజీపీఎస్సీ తెలిపింది. 'గ్రూప్-2' టైంటేబుల్.. పేపర్-1: జనరల్ స్టడీస్, జనరల్ ఎబిలిటీస్ డిసెంబరు 15, ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 పేపర్-2: హిస్టరీ, పాలిటీ, సొసైటీ డిసెంబరు 15, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5.30 పేపర్-3: ఎకానమీ, డెవలప్మెంట్ పేపర్లు డిసెంబరు 16, ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 పేపర్-4: తెలంగాణ ఉద్యమం, రాష్ట్ర ఏర్పాటు డిసెంబరు 16, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5.30 వరకు నిర్వహిస్తారు. అభ్యర్థులకు ఎట్టిపరిస్థితుల్లో డూప్లికేట్ హాల్ టికెట్ తరువాత జారీ చేయరని కమిషన్ స్పష్టం చేసింది. ఏదైనా సాంకేతిక సమస్యల విషయంలో, అభ్యర్థి %ుఱూజ% సాంకేతిక సహాయాన్ని సంప్రదించవచ్చు

# రెండు రాష్ట్రాల్లోనూ అధికారం యథాతథం

మెదటిపేజీ తరువాయి

సాధించి మరో 24 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. అటు భాజపా నేతృత్వంలోని కూటమి 16 స్థానాల్లో గెలిచి, 8 స్థానాల్లో ముందంజలో ఉంది. ఈ రాష్ట్రంలో మొత్తం 81 అసెంబ్లీ స్థానాలుండగా.. మ్యాజిక్ ఫిగర్ 41.బర్‌హైత్‌లో ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ ఆధిక్యంలో కొనసాగుతున్నారు. గండేలో ఆయన భార్య కల్పనా సోరెన్ ముందంజలో ఉన్నారు. జార్ఖండ్ ఎన్నికల తుది ఫలితాలు రాత్రికి తర్వాత వెల్లడి కానున్నాయి. అయితే ఎన్నికల కమిషన్ ట్రెండ్స్ ప్రకారం జార్ఖండ్‌లో భారత కూటమి మెజారిటీ సాధిస్తుందని తెలుస్తోంది. ట్రెండ్స్ ప్రకారం జార్ఖండ్‌లో మరోసారి హేమంత్ సోరెన్ ప్రభుత్వం ఏర్పాటు కానుంది. తాజా సమాచారం ప్రకారం జార్ఖండ్‌లో ఇండియా అలయన్స్ 50 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. ఎన్డీయే 29 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. మిగిలిన 2 స్థానాల్లో ఇతరులు ఆధిక్యంలో ఉన్నారు. ఇప్పుడు పరిస్థితి చూస్తే ఈసారి కూడా జార్ఖండ్‌లో మరోసారి హేమంత్ సోరెన్ గెలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. జార్ఖండ్‌లోని 81 అసెంబ్లీ స్థానాలకు ఓట్ల లెక్కింపు జరుగుతోంది. తొలుత పోస్టల్ బ్యాలెట్‌ను లెక్కించి, కొంత సమయం తర్వాత ఈవీఎం యంత్రాల ఓట్ల లెక్కింపు పక్రియ చేపట్టారు. మొదటి పోకడలు ఇప్పుడే ఉద్భవించడం ప్రారంభించాయి. క్రమంగా ఫలితాలపై స్పష్టత వస్తుంది. జార్ఖండ్‌లో 13 నుంచి 27 రౌండ్ల వరకు ఓట్ల లెక్కింపు జరుగుతుంది. ఈసారి ఇద్దరు ముఖ్యమంత్రులు, మాజీ ఉపముఖ్యమంత్రులు ఎన్నికల పోరులో ఉన్నారు. ఒకవైపు భారత కూటమి, మరోవైపు ఎన్డీయే ఉంది. జార్ఖండ్‌లో 24 ఏళ్లుగా కొనసాగుతున్న సంప్రదాయానికి బ్రేక్‌పడింది. హేమంత్ సోరెన్ ట్రెండ్స్‌లో పునరాగమనం చేస్తున్నాడు. నిజానికి 24 ఏళ్ల జార్ఖండ్ చరిత్రలో ఏ పార్టీ కూడా వరుసగా రెండోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఎప్పుడూ జరగలేదు. అయితే ఈసారి మాత్రం ఆ ట్రెండ్ మారే విధంగా అనిపిస్తోంది. కాగా ఎన్డీయే తరఫున బీజేపీ 81 స్థానాలకు గాను 68 స్థానాల్లో, ఏజేఎస్‌యూ 10 స్థానాల్లో తమ అభ్యర్థులను నిలబెట్టాయి. జేడీయూకు రెండు సీట్లు, చిరాగ్ పాశ్వాన్‌కు చెందిన ఎల్‌జేపీ-రామ్ విలాస్‌కు ఒక సీటు ఇచ్చారు. 2019 ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగా పోటీ చేసి 79 మంది అభ్యర్థులను నిలబెట్టగా, ంఏ÷ూజ 53 మంది అభ్యర్థుల ను ప్రకటించింది.

# అత్యంత ధనవంతుడిగా ఎలాన్ మస్క్

మెదటిపేజీ తరువాయి

పెరిగింది. ఫోర్బ్స్ ప్రకారం.. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఆయన విజయంతో మస్క్ షేర్లు పుంజుకున్నాయి. యూఎస్ ఎన్నికల తర్వాత టెస్లా షేర్లు ఏకంగా 40శాతం వరకు పెరిగాయి. కంపెనీ స్టాక్స్ శుకవారం 3.8శాతం లాభంతో 352.56 డాలర్ల వద్ద ముగిసింది. గత మూడేళ్లలో ఇంత స్థాయికి పెరగడం ఇదే తొలిసారి. స్టాక్స్ పెరుగుదల నేపథ్యంలో మస్క్ సంపద 7 బిలియన్లు పెరుగుదల నమోదైంది. కొత్తగా అధ్యక్షుడిగా ఎన్నికైన డోనాల్డ్ ట్రంప్‌తో ఎలాన్ మస్క్‌కు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఈ క్రమంలో పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని పెంచింది. అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్‌కు మద్దతుగా ఎలాన్ మస్క్ ప్రచారం నిర్వహించారు. ఆయనకు 100 మిలియన్ డాలర్స్‌ని విరాళంగా అందించారు. అధ్యక్షుడిగా ఎన్నికయ్యాక ట్రంప్.. మస్క్‌ని డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ (%ణూ+జు%) చీఫ్‌గా నియమించారు. భారతీయ వ్యాపారవేత్త వివేక్ రామస్వామితో కలిసి ఈ హోదాలో పని చేయనున్నారు. ప్రస్తుతం ఫోర్బ్స్ కుబేరుల జాబితాలో 235.3 బిలియన్లతో ఒరాకిల్ చైర్మన్ లారీ ఎల్లిసన్ రెండోస్థానంలో ఉన్నారు. ఎల్లిసన్ కంటే 80 బిలియన్ల సంపదతో కుబేరుల జాబితాలో మస్క్ నెంబర్ వన్‌గా నిలిచారు. మస్క్ సంపదలో ఎక్కువ సంపద టెస్లా నుంచే వస్తున్నది. అయితే, చారిత్రాత్మకంగా ఆదాయం పెరిగినా.. టెస్లా షేర్లు 2021 చివరి మాసం తర్వాత ఆల్‌టైమ్ హై నుంచి 14శాతం వరకు తగ్గాయి.

# ఆస్పత్రుల్లో ఫైర్ సేఫ్టీ తప్పనిసరి

హైదరాబాద్,నవంబర్23ప్రజాక్షేత్రం:

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులు ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. ప్రభుత్వ దవాఖానాలు, ప్రైవేటు ఆస్పత్రుల్లో ÷ర్ సేఫ్టీపై వెంటనే తనిఖీలు నిర్వహించి నివేదిక తయారు చేయాలని ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఆస్పత్రుల్లో అగ్నిప్రమాదాల నివారణపై ఆరోగ్యశాఖ అధికారులతో మంత్రి రాజనర్సింహ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఇటీవల ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రం ఝాన్సీలోని మహారాణి లక్ష్మీబాయి మెడికల్ కాలేజీ అగ్నిప్రమాదంపై రాజనర్సింహ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆ ప్రమాదంలో 10మంది చిన్నారులు మృతిచెందడంపై మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజనర్సింహ అధికారులను అప్రమత్తం చేశారు. ఇలాంటి ఘటనలు తెలంగాణలో చోటు చేసుకోకుండా చూడాలని, అందుకు ముందుగానే అన్ని ఆస్పత్రుల్లో ÷ర్ సేఫ్టీపై తనిఖీలు చేయాలని అధికారులను ఆదేశించారు. తనిఖీల కోసం వెంటనే పది బృందాలను ఏర్పాటు చేయాలని సూచనలు జారీ చేశారు. తొలుత గాంధీ, ఉస్మానియా, నీలోఫర్, ఎంజీఎం వంటి పెద్దపెద్ద ఆస్పత్రుల్లో తనిఖీలు చేసి నివేదికలు తనకు అందించాలని మంత్రి రాజనర్సింహ తెలిపారు.ప్రతీ ఆస్పత్రిలో ఫైర్ అలార్మ్, స్మోక్ట్ డిటెక్టర్స్ ఉన్నాయా లేవా అనేది పరిశీలించాలని అధికారులకు మంత్రి చెప్పారు. ప్రమాదవశాత్తూ అగ్నిప్రమాదాలు సంభవించి మంటలు ఏర్పడితే ఆర్పే యంత్రాలు సరిపడా ఉన్నాయో, లేవో చూడాలని.. వాటి తుది గడువు తేదీలను సైతం చెక్ చేయాలని ఆయన ఆదేశించారు. అలాగే మంటలు ఆర్పే యంత్రాల వినియోగంపై ఆస్పత్రి సిబ్బంది, సెక్యూరిటీకి శిక్షణ ఇవ్వాలని చెప్పారు. ఆరోగ్య కేంద్రాల్లో పవర్ సప్లై సిస్టమ్‌ను సైతం పరిశీలించాలని సూచించారు. ఆస్పత్రి భవనంలో పాత ఎలక్ట్రిక్ వైర్లు ఉంటే వాటి స్థానంలో నాణ్యమైన కొత్త కేబుల్స్ ఏర్పాటు చేయాలని మంత్రి సుస్పష్ట ఆదేశాలు జారీ చేశారు. రోవైపుర్ సేఫ్టీ, షార్ట్ సర్క్యూట్‌కు సంబంధించి చేయాల్సిన, చేయకూడని పనుల గురించి సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని మంత్రి చెప్పారు. సమీపంలోని అగ్నిమాపక శాఖ సిబ్బందితో ఆస్పత్రి అధికారులు సంబంధాలు కలగి ఉండాలని తెలిపారు. ఆస్పత్రి భవనాల్లో తరచుగ్గా ÷ర్ సేఫ్టీ మాక్‌డ్రిల్స్ నిర్వహించాలని అధికారులకు రాజనర్సింహ చెప్పారు. అగ్నిప్రమాదాలు సంభవిస్తే సురక్షితంగా బయటకు వచ్చేందుకు భవనం ఎ÷-లాన్‌కు సంబంధించిన సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులకు మంత్రి రాజనర్సింహ ఆదేశాలు జారీ చేశారు.

# మహాయుతి కూటమికి నరేంద్ర మోదీ అభినందనలు

న్యూఢిల్లీ,నవంబర్23ప్రజాక్షేత్రం:

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అఖండ విజయం సాధించిన 'మహాయుతి కూటమి'కి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. ఇది అభివృద్ధికి, సుపరిపాలనకు ప్రజలు అందించిన విజయమని అభివర్ణించారు. ఐక్యంగా మరిన్న విజయతీరాలను సాధించాలని అభిలషించారు. 'ఇది అభివృద్ధి విజయం. సుపరిపాలన సాధించిన గెలుపు. సమష్టిగా ఉంటే మనం మరింత ఎత్తుకు ఎదుగుతాం. ఎన్డీయేకు ఇంత చారిత్రిక విజయం అందించిన మహారాష్ట్ర ప్రజలకు ముఖ్యంగా యువతకు, మహిళలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. మహారాష్ట్ర ప్రగతికి అహరహం పాటు పడతామని ప్రజలకు బీజేపీ కూటమి హామీ ఇస్తోంది. జై మహారాష్ట్ర' అని మోదీ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు.

# హైదరాబాద్ నిఫ్ట్ కేంద్రంలో అడ్మిషన్లు

- గడువు జనవరి 6
- అకడమిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎం.అన్నాజీ శర్మ




**డాబా గార్డెన్స్, నవంబర్23 (ప్రజాక్షేత్రం):**

నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ ( నిఫ్ట్) జూలై 2025 నుండి విద్యా సంవత్సరానికి అడ్మిషన్లను ప్రారంభించనున్నట్లు ప్రకటించిందని ఇన్స్టిట్యూట్ క్యాంపస్ అకడమిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎం.అన్నాజీ శర్మ, తెలియజేశారు. డాబాగార్డెన్స్ విజెఎఫ్ ప్రెస్ క్లబ్ లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ (నిఫ్ట్) కేంద్ర ప్రభుత్వ టెక్స్టైల్స్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఐఐటి లు ఐఐఎంల వంటి దేశ పార్లమెంటు చట్టం ప్రకారం ఏర్పాటు చేయబడిన ఒక ప్రధాన సంస్థ అని తెలిపారు. దీని కారణంగా నిఫ్ట్ దాని స్వంత ఐఐటిలు, ఐఐఎంల వంటి డిగ్రీలను ప్రదానం చేస్తున్నదని తెలిపారు. ఇది డిజైన్, మేనేజ్మెంట్ , టెక్నాలజీ ప్రీమియర్ ఇన్స్టిట్యూట్ గా ఉద్భవించిందన్నారు, అభివృద్ధి చెందుతున్న ప్రపంచ దృష్టాంతంలో ఫ్యాషన్ వ్యాపారంలో నాయకత్వ స్థానాలను చేపట్టడానికి నిపుణులను అభివృద్ధి చేస్తుందన్నారు. నిఫ్ట్ దేశవ్యాప్తంగా 19 వృత్తిపరంగా నిర్వహించబడే కేంద్రాల నెట్వర్క్ కలిగి ఉందన్నారు. అద్భుతమైన ప్లేస్మెంట్ అవకాశాలతో గ్రాడ్యుయేషన్ స్థాయి, పోస్ట్-గ్రాడ్యుయేట్ స్థాయి, డాక్టోరల్ స్థాయి ప్రోగ్రామ్ కోర్సులను అందిస్తుందన్నారు. నిఫ్ట్ హైదరాబాద్ కేంద్రంలో జూలై 2025 నుండి విద్యా సంవత్సరానికి అడ్మిషన్లను ప్రారంభించనున్నట్లు ప్రకటించిందని అన్నారు. అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులకు ఫ్యాషన్ డిజైన్, టెక్స్టైల్ డిజైన్, యాక్సెసరీ డిజైన్, నిట్వేర్ డిజైన్, లెదర్ డిజైన్, ఫ్యాషన్ కమ్యూనికేషన్, ఫ్యాషన్ టెక్నాలజీ - 10ం2 (ఏదైనా స్ట్రీమ్) వంటి డిజైన్ స్ట్రీమ్లు అర్హులు తెలియజేశారు. ఏదైనా విభాగంలో గ్రాడ్యుయేట్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులకు అర్హులుగా పేర్కొన్నారు. షెడ్యూల్ అడ్మిషన్స్ క్యాలెండర్-2025 ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ఈ నెల 20న ప్రారంభమవుతుందన్నారు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చివరి తేదీ వచ్చే జనవరి 6గా తెలిపారు. అలాగే, 5వేల రూపాయల ఆలస్య రుసుముతో జనవరి 7 నుంచి 9 వరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చివరి తేదీగా తెలిపారు. అన్ని యూజీ, పీజీ ప్రోగ్రామ్‌లకు వ్రాతపూర్వక ప్రవేశ పరీక్ష 9 ఫిబ్రవరి 2025 లో జరుగుతుందన్నారు. సిట్యుయేషన్ టెస్ట్ , గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూ, తుది ఫలితాల ప్రకటన (ఆన్‌లైన్),సీట్ల కేటాయింపు ఏప్రిల్ చివరి వారం, మే - జూన్ 2025 విద్యార్థులు నిఫ్ట్ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో %www.nift.ac.in/admission %మాత్రమే దరఖాస్తు చేసుకోవచ్చునని అడ్మిషన్ 2025 క్యాలెండర్ వివరించారు. డిగ్రీ, పీజీ , డిప్లమో కోర్సులు ఉన్నాయన్నారు. బిటెక్ మాదిరిగా గార్మెంట్ తయారీ టెక్నాలజీ కోర్సు కూడా వుందని గుర్తు చేశారు. డిగ్రీ కోర్సు నాలుగేళ్లు, పీ జీ కోర్సు రెండేళ్లు వుంటుందన్నారు. పి హెచ్ డి కోర్సు కూడా వుందని గుర్తు చేశారు. ప్రపంచ దేశాల్లో 45 సంస్థల్లో ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాం కోసం వెళతారన్నారు. 10 లక్షల వేతనాలతో ఉద్యోగాలు చేస్తున్నారన్నారు. చేనేత, హస్త కళా వస్తువులు క్రాఫ్ట్ బజార్ వుంటుందన్నారు. ప్రపంచ దేశాల్లో పదో ర్యాంక్ వున్న సంస్థ అని తెలిపారు. రిజర్వేషన్ల ప్రకారం అడ్మిషన్లు వుంటాయన్నారు.హైదరాబాద్ లో తమ సంస్థ కార్యాలయం వుందన్నారు. ఏప్రిల్, మే నెలల్లో క్యాంపస్ ప్లేస్ మెంట్స్ జరుగుతాయన్నారు. నిఫ్ట్ కోర్సులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మీడియా సమావేశంలో జాయింట్ డైరెక్టర్ అవినాష్ , అసిస్టెంట్ డైరెక్టర్ గణేష్ పాల్గొన్నారు.




## లక్ష్మీపతి గూడెం గ్రామంలో ప్రాథమిక పాఠశాల

- అంగన్వాడి కేంద్రంలో స్టూల్స్ చైర్స్ సహాయం అందించిన
- మున్సిపల్ కౌన్సిలర్ సదువు మల్లేష్ ముదిరాజ్



**సంగారెడ్డి జిల్లా నవంబర్23 (ప్రజాక్షేత్రం)**

సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలంలోని లక్ష్మీపతి గ్రామంలో ప్రాథమిక పాఠశాల అంగన్వాడి కేంద్రంలో స్టూల్స్ ప్లాస్టిక్ చైర్స్ డొనేట్ చేసిన సదువు మల్లేష్ ముదిరాజ్ అమీన్పూర్ కౌన్సిలర్ ప్రధానోపాధ్యాయులు నాగరాములు మాట్లాడుతూ స్కూల్ కు సహాయం అందించిన దాతకు కృతజ్ఞతలు తెలిపారు. అంగన్వాడీ టీచర్ యాదమ్మ మాట్లాడుతూ సహాయం చేసిన కౌన్సిలర్ మల్లేష్ ముదిరాజుకి మా అంగన్వాడి పిల్లల తరపున చాలా సంతోషపడుతున్నారని కేంద్రానికి మీసహాయం పిల్లలు మేము మర్చిపోమని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగ రాములు ఉపాధ్యాయురాలు స్వప్న అంగన్వాడి టీచర్ యాదమ్మ ఆయమ్మ నాగమణి, సాదు మల్లేష్ ముదిరాజ్ యువసేన సతీష్ జర్నలిస్ట్ గోపాలకృష్ణ ముదిరాజ్ పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం




**పెద్దేముల్ నవంబర్ 23(ప్రజాక్షేత్రం):**

పెద్దేముల్ మండల కేంద్రంలోని శ్రీవాణి ప్రైవేట్ పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనది మరియు క్లిష్టమైనది అని పలువురు విద్యార్థులు అన్నారు. ఈ సందర్భంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి పౌరులు దేశ భవిష్యత్తు విద్యార్థి యువతపైనే ఆధారపడి ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరం మా పాఠశాల తరఫున మెరుగైన ఫలితాలు సాధించి,ఇతర పాఠశాలలకు ఆదర్శంగా నిలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా వచ్చే సంవత్సరం ఇంకా ఎక్కువ సంఖ్యలో విద్యార్థుల యొక్క సంఖ్యను మెరుగు పరిచే విధంగా కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోపాల్, ఉపాధ్యాయులు అశోక్, నిర్మల, ప్రియాంక, లలాన, విగ్నేశ్వరి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


## సి. యం. ఆర్.ఎఫ్ చెక్కును పంపిణీ చేసిన బంట్వారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు..



**ఆర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 23 ( ప్రజాక్షేత్రం):**

బంట్వారం మండలం లోనిబొప్పునారం గ్రామానికి చెందిన బి లక్ష్మయ్యకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్,వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశానుసారంగా ముఖ్యమంత్రి సహాయ నిధి కింద వచ్చిన చెక్కును కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోచారం మొగులయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పోచారం వెంకటేశం, బొప్పునారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైపాల్ యాదవ్, లబ్ధిదారునికి వారి చేతులమీదుగా చెక్కును అందివ్వడం జరిగింది.

## వన సమారాధనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**దమ్మపేట నవంబర్ 23 (ప్రజాక్షేత్రం):**

మండలం నాగుపల్లిలో గౌడ సంఘ వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కందిమళ్ల లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీటీసీ అంగోతు భాస్కరరావు, మాజీ ఉప సర్పంచ్ కందిమళ్ల సర్వేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## ఉచిత నేత్ర వైద్య శిబిరంకి విశేష స్పందన

**వన్ టౌన్, నవంబర్ 23 (ప్రజాక్షేత్రం):**




వైజాగ్ ఓల్డ్ సిటీ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం లక్ష్మీ టాకీస్ సమీపంలో గలశెట్టిబలిజ సామాజిక భవనంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ప్రారభమైంది.వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ జి.దేముడు బాబు ముఖ్య అతిధిగా హాజరై ఈ శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైజాగ్ ఓల్డ్ సిటీ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యం లోనిర్వహించిన ఈ కార్యక్రమంలో తాను పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.జర్నలిస్టులు సామాజిక సేవా కార్యక్రమాల్లో విరివిగా పాల్గొనడం హర్షణీయం అన్నారు.శ్రీ కనక మహాలక్ష్మి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ కొల్లి సింహాచలం మాట్లాడుతూ అందరికి ఉపయోగపడే కార్యక్రమాన్ని జర్నలిస్టులు ప్రారంభించడం సంతోషించదగ్గ విషయమన్నారు.వైజాగ్ ఓల్డ్ సిటీ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు కీర్తన్, అర్జున్‌లు మాట్లాడుతూశంకర్ ఫౌండేషన్ సహకారంతో చేపట్టిన ఈ కార్యక్రమం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగిందన్నారు. సామాజిక సేవా కార్య క్రమాల్లో భాగంగా తమ అసోసియేషన్ ఈ ఐ క్యాంప్ ను నిర్వహిచినట్లు చెప్పారు.శంకర్ ఫౌండేషన్ సహకారంతో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు.సుమారు రెండు వందల మందికి పై ఈ వైద్య శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా శంకర్ ఫౌండేషన్ వైద్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోవైజాగ్ ఓల్డ్ సిటీ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, శంకర్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి పరీక్ష ప్రారంభించిన పెద్దింటి నవీన్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 23( ప్రజాక్షేత్రం):**

భారతీయ జనతా పార్టీవికారాబాద్ అసెంబ్లీ మర్పల్లి మండల్ సిరిపురం గ్రామంలో కంటి క్యాంపు ప్రారంభించిన కంటెస్టెడ్ ఎమ్మెల్యే పెద్దింటి నవీన్ కుమార్ ఓబీసీ మోర్చా జిల్లా జనరల్ సెక్రెటరీ నాగయ్య గారు కిష్టయ్య గారు డాక్టర్స్ పాల్గొనడం జరిగింది

## ఏపికి సినీ పరిశ్రమ తరలివస్తేనే మరింత మందికి ఉపాధి అవకాశాలు

- ఆదిశగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి
- పవన్ కళ్యాణ్ కళాపీఠం ఆధ్వర్యంలో మెగా సంగీత విభావరి




**సీతంపేట, నవంబర్ 23(ప్రజాక్షేత్రం):**

ఆంధ్రప్రదేశ్ కు వీలైనంత త్వరగా సినిమా పరిశ్రమ తరలివస్తేనే మరింత మంది కళాకారులకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఏపి పిల్మ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ ఛైర్మన్ , ఉపకార్ ట్రస్టు ఛైర్మన్ కంచర్ల అచ్యుతరావు అన్నారు. శనివారం ఇక్కడ పౌరగ్రంథాలయంలో పవన్ కళ్యాణ్ కళాపీఠం ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా సంగీత విభావరి కార్యక్రమానికి అచ్యుతరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఏపికి సినీ పరిశ్రమ తరలివచ్చే విధంగా కూటమి నేతలంతా కృషి చేయాలని కోరారు. అలాగే ఉత్తరాంధ్రలో కూడా సినిమా రంగానికి సంబంధించి అపారమైన వనరులు అందుబాటులో ఉన్నాయని వాటిని సినీ నటులు, దర్శక నిర్మాతలు సద్వినియోగం చేసుకోవడం వల్ల ఈ ప్రాంతం కూడా మరింత అభివృద్ధి చెందేందుకు దోహదం చేస్తుందన్నారు. గౌరవ అతిథులుగా 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు, జనసేన డాక్టర్స్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు బొడ్డేపల్లి రఘు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు తదితరులు పాల్గొని మాట్లాడుతూ నగరంలో నిత్యం అనేక కార్యక్రమాలు నిర్వహించే కళాకారులను ప్రభుత్వంతో పాటు ఆర్థికంగా ఉన్న స్థితిమంతులు కూడా ఆదుకోవాల్సిన అసరం ఉందన్నారు. కళాకారులు నిరంతరం ప్రజలందరిని మెప్పిస్తున్నారని, అయితే వారికి కూడా అనేక సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తాము ఆశిస్తున్నట్లు చెప్పారు. పవన్ కళ్యాణ్ కళాపీఠం గౌరవ అధ్యక్షులు గెంబలి జగదీష్ , అధ్యక్షులు మెరుపు వరప్రసాద్, కార్యదర్శి పీలా హరిప్రసాద్, కన్వీనర్ కె.ఇందిరా ప్రియదర్శినితో పాటు చెన్నా తిరుమల రావు, సన్ మూర్తి, ఇతర కళాకారులు ఆయా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన మెగా సంగీత విభావరి ప్రేక్షకులను విశేషంగా అలరించింది.

## బొల్లారంకి నూతనంగా వచ్చిన సి.ఐ ని సన్మానించిన గుండ్ల మహేందర్ రెడ్డి



**సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 23, (ప్రజాక్షేత్రం)**

బొల్లారం పోలీస్ స్టేషన్ లో సి.ఐ బాధ్యతలు చేపట్టిన రవీందర్ రెడ్డి ని కాంగ్రెస్ నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సి.ఐ ని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పారిశ్రామిక వార్డులో శాంతిభద్రతల స్థాపనకు తమ వంతు సహకారాన్ని అందిస్తామని తెలిపారు. అనంతరం బదిలీపై ఐజిపి కార్యాలయానికి వెళ్లిన సి.ఐ గంగాధర్ మున్సిపాలిటీ పరిధిలో శాంతి భద్రతల స్థాపనకు చేసిన కృషిని అభినందించారు. బాధ్యతగా విధులు నిర్వహించడమే కాకుండా మానవీయ కోణంలో స్పందించి అండగా నిలబడ్డారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో పాటు, బాధితుల పక్షాన నిలబడిన అధికారిగా పేరు తెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో రూపేష్,సందీప్ రెడ్డి, జాకిర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతగిరి ఫారెస్ట్ పార్క్ శంకుస్థాపన చచేసిన తెలంగాణ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్..

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 23ప్రజా క్షేత్రం ):**





వికారాబాద్ రూరల్ మండలం అనంతగిరి అటవీ ప్రాంతంలో లిఅనంతగిరి అర్బన్ ఫారెస్ట్ పార్కు ఈరోజు శంకుస్థాపన, భూమి పూజ చేసిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రగడ్డం.ప్రసాద్ కుమార్ ముందుగా రూ. 25 లక్షలతో నూతనంగా నిర్మించిన ఫారెస్ట్ సెక్షన్ అధికారి కార్యాలయాన్ని ప్రారంభించిన స్పీకర్ ప్రసాద్ కుమార్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ (చార్మినార్ సర్కిల్) ప్రియాంక వర్గీస్, జిల్లా అటవీశాఖ అధికారి జ్ఞానేశ్వర్, అటవీశాఖ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు.ఈసందర్భంగా సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ గారు మీడియాతో మాట్లాడుతూ అనంతగిరి అటవీప్రాంతాన్ని అన్ని విధాలుగా పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి తగిన చర్యలు తీసుకుంటున్నాం.ఈ అనంతగిరి భగవంతుని ప్రసాదం. అందమైన ప్రదేశం. అనంతగిరిని రూ. 300 కోట్ల రూపాయలతో పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడానికి రెండు విదేశీ కంపెనీలు ఇచ్చిన ప్రెజెంటేషన్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు నేను చూశాం, త్వరలోనే నిర్ణయం తీసు కుంటా ం.అనంతగిరి పర్యావరణానికి హాని కలగకుండా అన్ని వసతులతో ఈకో టూరిజంగా అభివృద్ధి చేస్తా ం.అనంతగిరిలో అన్ని వసతులతో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడంతో ఈ ప్రాంతంలోని వారికి ఉపాధి కలుగుతుంది.గత ప్రభుత్వం అనంతగిరి గుట్టపై మెడికల్ కాలేజీని ఏర్పాటు చేయాలనుకున్నది. కానీ ఇక్కడ పర్యావరణానికి ఇబ్బందులు కలుగుతాయనే ఉద్యేశంతో మెడికల్ కాలేజీని వికారాబాద్ పట్టణం సమీపంలో మెటల్ గండి లో నిర్మిస్తున్నాం.తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కష్టపడుతున్నారు.కానీ గత ప్రభుత్వం పది సంవత్సరాలలో చేసిన అప్పులు ఇప్పుడు అభివృద్ధిక అడ్డంపడుతున్నాయి.రైతు రుణమాఫీపై ప్రతిపక్షాలు లొల్లి చేస్తున్నాయి.అర్హులైన రైతులకు అందరికీ రుణమాఫీ అందుతుంది, రైతులకు నా విజ్ఞప్తి ప్రతిపక్షాల మాయలో పడొద్దు.2004 దేశంలో %ఖూూ% ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు డెబ్బై వేల కోట్ల రైతు రుణాలను మాఫీ చేసింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ కోసం బడ్జెట్ లో 31,000 కోట్ల రూపాయలను కేటాయించింది. ఇప్పటికే 18,000 కోట్లను రైతు రుణమాఫీ అమలుకు ఖర్చు చేసింది. ఇంకా ఎంత అవసరమైనా ఖర్చు చేయడానికి సిద్దంగా ఉన్నది.

ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
ఆదివారం 24 నవంబర్ 2024

# అదానీసంస్థతో ఎపి ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలన్నీ రద్దుచేయాలి

## - సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు డిమాండ్

**విశాఖపట్నం, నవంబర్ 23(ప్రజాక్షేత్రం):**

సౌరవిద్యుత్ కొనుగోలు ఒప్పందంలో 2029కోట్ల రూపాయల భారీ ముడుపులు అధికార, ప్రతిప్రతిపక్ష పార్టీలకు ముట్టజెప్పినట్లు అమెరికా తూర్పు న్యూయార్క్ జిల్లా కోర్టు తెలియజేసింది. అదానికి ప్రజల సంపదను దోచిపెట్టేందుకు ఈ భారీ అవినీతి చోటుచేసుకున్నట్లు స్పష్టమవుతోందన్నారు. భారీ ముడుపులు చెల్లించిన అదానీతో పాటు ముడుపులు తీసుకున్నవారిని తక్షణమే అరెస్టు చేయాలని, ఎపి ప్రభుత్వం చేసిన ఒప్పందాలను రద్దుచేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. అదానీతో చేసుకున్న ఒప్పందాలను రద్దుచేయాలని సిపిఎం పార్టీ విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జివిఎంసి గాంధీవిగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమంలో జగ్గునాయుడు పాల్గొని మాట్లాడుతూ ఎపి ప్రభుత్వం అదానికి కేటాయించిన భూములను, ప్రజల సంపదను వెనక్కి రాబట్టాలని, రాష్ట్రంలో అదానీ డిస్కంలతో చేసుకున్న విద్యుత్ ఒప్పందాన్ని రద్దుచేసి స్మార్ట్ మీటర్లను నిలుపుదల చేయాలని కోరారు. గౌతమ్ అదాని, మరో ఏడుగురు నిందితులు సెకీ నుండి ఆంధ్రప్రదేశ్ డిస్కాములు ఏడు గిగావాట్ల సౌర విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేయడానికి 2019%-%24 మధ్యకాలంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం 2029 కోట్లు ముడుపులు తీసుకున్నట్లు అమెరికా కోర్టు వెల్లడిరచింది. సౌర విద్యుత్ యూనియట్‌కు యాభైపైసలకే ప్రజలకు అందించొచ్చని నిపుణులు చెబుతున్నా ప్రభుత్వం వినలేదన్నారు. అదానీ లాభాలకోసం విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై భారాలు మోపటానికే ప్రభుత్వం ముడుపులు తీసుకొని పెడచెవిన పెట్టిందన్నారు. చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్ లు ఈ విషయంపై ఇప్పటికీ స్పందించకపోవడం శోచనీయమన్నారు. అదానీతో చేసుకున్న ఒప్పందాలన్నీ ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు నష్టదాయకమని ప్రారంభం నుండి సిపిఎం పార్టీ తెలుపుతున్నా ప్రభుత్వం వినిపించుకోలేదన్నారు. 2019%-%20మధ్య సెకీ ఒప్పందమేగాక రాష్ట్రంలో పంప్డ్ స్టోరేజీ విద్యుత్ ప్లాంట్లు, విశాఖలో డేటా సెంటర్, గంగవరంపోర్టు వంటి వివిధ ప్రాజెక్టులను అదానీ గ్రూపు సంస్థతో ఒప్పందం చేసుకుందన్నారు. తక్షణమే ఈ ఒప్పందాలన్నీ రద్దుచేయాలని కోరారు. గంగవరం




పోర్టును స్టీల్‌ప్లాంట్‌కు అప్పగించాలని, డేటా సెంటర్‌ను ప్రభుత్వమే నిర్వహించాలని సూచించారు. ఎపిలో అదానికి కట్టబెట్టిన ప్రజల ఆస్తులను స్వాధీనం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.కె.ఎస్.వి.కుమార్, జిల్లా కమిటీ సభ్యులు ఎం.సుబ్బారావు, పి.పైడిరాజు, వి.కృష్ణారావు, నాయకులు జి.అప్పలరాజు, కె.కుమారి, వై.రాజు, పి.వెంకటరావు, జి.వి.ఎన్.చలపతి, కుమార్‌మంగళం, అప్పారావు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.ఇట్లు ఎం.జగ్గునాయుడు కార్యదర్శి

# ఆదర్శ పాఠశాల ఆకస్మిక తనిఖీ

## - మండల ప్రత్యేక అధికారి బి.సత్యనారాయణ.



**పెద్దేముల్ నవంబర్ 23(ప్రజాక్షేత్రం):**

పెద్దేముల్ మండల పరిధిలోని గొట్లపల్లీ ఆదర్శ పాఠశాలను మండల ప్రత్యేక అధికారి బి. సత్యనారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మధ్యాహ్నం వడ్డించే భోజనానికి సంబంధించి బియ్యాన్ని పరిశీలించి కలుషితం లేని స్వచ్ఛమైన బియ్యాన్ని ఎంచుకొని విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలని ప్రిన్సిపల్ గాయత్రికి ఆదేశించారు. ఈ క్రమంలో పాఠశాల యొక్క మరుగుదొడ్లు, పాఠశాల గదులు, వాటర్ ట్యాంకు, పాఠశాల పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి మెరుగైన ఫలితాలు రాబట్టాలని సూచించారు. రాబోయే పదవ తరగతి పరీక్షలో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేందుకు విద్యార్థులకు అనువైన మెలకువలు నేర్పించి, సిలబస్ పూర్తి అయ్యే విధంగా చూడాలని వెల్లడించారు. ఈ క్రమంలో సత్యనారాయణ వెనుక గ్రామపంచాయతీ కార్యదర్శి పరమేష్, ప్రిన్సిపాల్ గాయత్రి, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ యువకుడు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సత్య సాయిబాబా జయంతి వేడుకలు



**దమ్మపేట నవంబర్ 23 (ప్రజాక్షేత్రం):**

భగవాన్ శ్రీ సత్య సాయిబాబా 99వ జయంతి వేడుకలను దమ్మపేట మండల కేంద్రంలోని సత్యసాయి బాబా భజన మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భజన మందిర కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం చేశారు. అనంతరం బాబా భజన చేస్తూ కీర్తనలు ఆలపించారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీమన్మహా గణాధిపతి సహిత పార్వతి సోమేశ్వర స్వామి క్షేత్ర ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం



**నర్సాపూర్ నియోజవర్గం నవంబర్. 23. (ప్రజాక్షేత్రం)**

మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ శివ్వంపేట మండలం, గూడూరు ( గుడి ఊరు )గ్రామంలో శివంపేట (మొట్టమొదటి సర్పంచ్ )అయినటువంటి కీర్తిశేషులు శాస్త్రుల అనంతరామ శర్మ జ్ఞాపకార్థం పురాతన సనాతన దేవాలయం అయినటువంటి శ్రీ సోమేశ్వర స్వామి క్షేత్రం ముందు శిలా ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు, ఆదివారం, సోమవారం రెండు రోజులపాటు కన్నుల పండుగా ఉత్సవ కార్యక్రమాలు ఉంటాయని ఆలయ పూజారుల బృందం తెలిపారు. మండలంలోని ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయలని కోరారు

# పదవ తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలి

## - మండల విద్యాధికారి బుచ్చ నాయక్



**నర్సాపూర్ నియోజవర్గం నవంబర్, 23. (ప్రజాక్షేత్రం)**

శివంపేట మండల కేంద్రంలోని చెంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను ఎం ఈ ఓబుచ్చా నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు .ఈ సందర్భంగా మండల విద్యాధికారి బుచ్చ నాయక్ మాట్లాడుతూవచ్చే పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాద్యాయులు కృషి చేయాలని సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.పాఠశాల మధ్యాహ్న భోజనం నాణ్యత కలిగి వుండేలా పర్యవేక్షణ చేయాలని హెచ్ఎం కుసూచించారు.ఉపాద్యాయులు సమయ పాలన పాటించి పాఠశాలకు మంచి పేరు తేవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాద్యాయులు ఏ దయానంద్ రెడ్డి మరియు ఉపాధ్యాయిని ఉపాద్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాల ఆకస్మిక తనిఖీ



**ములకలపల్లి నవంబర్ 23 (ప్రజాక్షేత్రం):**

ములకలపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు ఆకస్మికంగా తనిఖీ చేసి ఉపాధ్యాయులు బోధిస్తున్న విధానాన్ని విద్యార్థుల పక్కన కూర్చొని పరిశీలించి ఉపాధ్యాయులకు విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు అలాగే పాఠశాల పరిసరాలు ఎప్పుడూ పరిశుభ్రత పాటించాలని అర్ధవంతంగా బోదించి ఉత్తమఫలితాలు వచ్చేలా జాగ్రత్త వహించాలన్నారు పాఠశాలకు మెరుగైన వసతులు కల్పిస్తానని ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురాలన్నారు అలాగే అదే పాఠశాలలో నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు అభినందనలు తెలియజేసారు..

# కేజీబీవీ నాన్ టీచింగ్‌లో పనిచేస్తున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## - యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రధాన కార్యదర్శి గోనెల రమేష్ డిమాండ్



**అన్నపురెడ్డిపల్లి నవంబర్ 23 (ప్రజాక్షేత్రం):**

అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి మండలాలలోని కేజీబీవీ లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్స్ తో ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల కమిటీల ఆధ్వర్యంలో జనరల్ బాడీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోనెల రమేష్ మాట్లాడుతూ కేజీబీవీ లలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ సిబ్బంది యొక్క సమస్యలు పరిష్కరించాలని, నాన్ టీచింగ్ వర్కర్స్ కు స్కేలు నిర్ణయించి వేతనాలు చెల్లించాలని, ఈ పీ ఎఫ్ ,ఈ ఎస్ ఐ వంటి చట్టపరమైన హక్కులు కల్పించాలని, కనీస వేతనాల చట్టం ప్రకారం 26 వేల రూపాయలు చెల్లించాలని అలాగే క్రింది స్థాయి పోస్టులను భర్తీ చేసి పని భారాన్ని తగ్గించాలని తదితర డిమాండ్ల తో ఈనెల 29న హైదరాబాద్ లోని సెక్రటేరియట్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నా కార్యక్రమాన్ని, మన జిల్లాలోని కేజీబీవీ లో పని చేస్తున్నటువంటి సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో %ఖ ఖ జ ×% పాల్వంచ ఏరియా కమిటీ నాయకులు కుంజా భాస్కర్ మరియు ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ మండల స్థాయి నాయకురాళ్ళు జ్యోతి, కవిత, ఝాన్సీ, నర్సమ్మ ,సులోచన , సుమలత,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో పాటు భోజనం చేస్తున్న మండల అధికారులు

**పెద్దేముల్ నవంబర్ 23(ప్రజాక్షేత్రం):**

పెద్దేముల్ మండల ఆయా శాఖల అధికారులు స్కూలు విద్యార్థులతో పాటు నేలపై కూర్చొని మధ్యాహ్న భోజనం చేసి భోజనం చాలా బాగుందని అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించి పలు రికార్డులను మరియు విద్యార్థులకు వడ్డించే బియ్యాన్ని, కూరగాయలను పరిశీలించారు. ఈ క్రమంలో అధికారులు... మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెడుతున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో మధ్యాహ్నం వడ్డించే భోజనంలో నాణ్యతను పాటించాలని, స్వచ్ఛమైన బియ్యాన్ని, కూరగాయలను ఎంచుకొని మెనూ ప్రకారం భోజనాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ మేరకు విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపర్చాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా





తాహసిల్దార్ వెంకటేశ్ ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించినప్పుడే ఉన్నత పాఠశాల స్థాయిలో మెరుగైన ఫలితాలు సాధిస్తారని అన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయుల బోధన విద్యార్థులకు సులభతరంగా అర్థమయ్యే విధంగా బోధించాలని స్పష్టం చేశారు. కాగా ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థుల యొక్క నైపుణ్యాన్ని వెలికి తీసే విధంగా పనిచేయాలని ఆయన సూచించారు.

**అంగన్వాడి కేంద్రాల సందర్శన:**

మండల పరిధిలోని మంబాపూర్ జనగాం అంగన్వాడి కేంద్రాలను సందర్శించి, బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు, చిన్నారులకు పౌష్టికమైన ఆహారాన్ని అందించాలని ఎమ్మార్వో వెంకటేష్ ప్రసాద్ ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రామానికి సంబంధించిన ఓటర్ లిస్టు వివరాలు అడిగి తెలుసుకుని, తప్పులు ఏమైనా ఉన్నాయా మార్పులు చేర్పులకు సంబంధించి పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు ఒక వరం

## - నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటిసునీత లక్ష్మారెడ్డి ....

**నర్సాపూర్ నియోజకవర్గం నవంబర్, 23. (ప్రజాక్షేత్రం)**

కొత్తపేట గ్రామానికి చెందిన ఆశమొల్ల అశోక్ కు 45 వేల రూపాయలు చెక్కును అందించిన నాయకులు...ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు బాధితులకు ఆర్థికంగా బాసటగా నిలుస్తాయని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన ఆశమొల్ల అశోక్ కు ఎమ్మెల్యే సునీతారెడ్డి సహకారంతో ప్రభుత్వం నుండి మంజూరైన 45 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శనివారం పిల్లుట్ల గ్రామంలో మండల సీనియర్ నాయకులు నాయిని దామోదర్ రెడ్డి, చింత స్వామి, బబ్బురి వెంకటేష్ యాదవ్, పిల్లి శివకుమార్ చేతులమీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా చింత స్వామి మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కొత్తపేట ఆశమొల్ల అశోక్ ను ప్రభుత్వం నుండి ఆర్థికంగా ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి




చొరవతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంజూరు చేయించడం గొప్పదని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో హంసాన్ పల్లి రాంరెడ్డి, డాక్టర్ సంద్ర సుదర్శన్, పెద్దగౌడ బుర్ర పెద్దపోచగౌడ్, పిల్లి కృష్ణ, కమ్మరి సురేష్, బోను పుల్లయ్య, గుల్లయ్యగారి రాములు,జనుముల గణేష్, పిల్లి పెద్ద వెంకటయ్య, కిష్టయ్య, సాలే వెంకటేష్, కర్రె శ్రీనివాస్ గౌడ్, పిల్లి శ్రీనివాస్, చిన్న వెంకటయ్య, మోనెగారి సత్తయ్య, డప్పు వెంకటేష్, గాండ్ల రాములు, మంగళపర్తి మల్లేష్, గాండ్ల అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ పై విస్తృత ప్రచారం చేయండి

## - సీనియర్ సివిల్ జడ్జి కే సూరి కృష్ణ

**సంగారెడ్డి జిల్లా నవంబర్ 23 (ప్రజాక్షేత్రం)**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ, జహీరాబాద్ వారి ఆధ్వర్యంలో డిసెంబర్ 14న జరిగే జాతీయ లోక్‌అదాలత్‌ను పునస్కరించుకొని సీనియర్ సివిల్ జడ్జి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ .కె.సూరి కృష్ణ న్యాయవాదులతో, పోలీస్ ఉన్నతాధికారులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. లోక్ అదాలత్ వల్ల కలిగే ప్రయోజనాలను బాధితులకు, కక్షిదారులకు తెలియజెప్పి రాజిమార్గం ద్వారా




కేసులు సత్వర పరిష్కారం చేసుకునేలా చూడాలని తెలిపారు. లోక్ అదాలత్ పై విస్తృత ప్రచారం చేయాలని న్యాయవాదులకు, పోలీసులకు సూచించారు. రాజీ మార్గం ద్వారా కేసులు సత్వర పరిష్కారం అయ్యేలా చూడాలని అన్నారు. కక్షి దారులకు, బాధితులకు క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, లోక్ అదాలత్ పై ఎవరికైనా న్యాయ పరమైన ఏ సందేహాలున్న మండల లీగల్ సర్వీసెస్ కమిటీ, జహీరాబాద్ కార్యాలయంనుగాని, న్యాయవాదులకు సంప్రదించవచ్చని సూచించారు.

సమావేశంలో బార్ ప్రెసిడెంట్ గోపాల్ , వైస్ ప్రెసిడెంట్ మానెన్న, న్యాయవాదులు, పోలీస్ ఉన్నతధికారులు లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ది మూన్ ఇన్ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి డాక్టర్ సిద్ధం ఉజ్వల రెడ్డి సి డి సిసి చైర్మన్ మహమ్మద్ తన్వీర్



**సంగారెడ్డి జిల్లా నవంబర్ 23 (ప్రజాక్షేత్రం)**

జహీరాబాద్. నియోజకవర్గంలోని జహీరాబాద్ మునిసిపల్ పరిధిలో ని బైపాస్ రోడ్డు పక్కనగల ది మూన్ డ్రైవ్ ఇన్ రెస్టారెంట్ ను శుక్రవారం నాడు రాత్రి సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మాజీ ఐడిసి చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ డాక్టర్ ఉజ్వల్ రెడ్డిలు రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. హోటల్ ప్రారంభం అనంతరం యాజమాన్యం వారికి శాలువకప్పి బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, మాజీ ఐడిసి చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ మాట్లాడు తూ పోటీ ప్రపంచంలో సరళీకరణ వల్ల హోటల్ రంగానికి మంచి ప్రాధాన్యత ఉందని, ప్రయాణాలు సాగించే ప్రయాణికులతో పాటు స్థాని కంగా ప్రజానీకానికి కూడా సరసమైన ధరకు నాణ్యమైన భోజనాలు అందించి హోటల్‌కు మంచి పేరు సాధించాలని ఆకాంక్షించారు. కార్య క్రమంలో మాజీ ఎంపీటీసీ కోహిర్ మొహమ్మద్ అబ్దుల్ వహీద్, మాజీ ఎంపిటిసి మొహమ్మద్ ఖుత్బొద్దిన్, మండల పార్టీ అధ్యక్షుడు పి నర్సింహా రెడ్డి, మాజీ కౌన్సిలర్లు మోతీరాం, రాములు నేత, కోహిర్ మండల మాజీ కో ఆప్షన్ మెంబర్ జలీల్ అహేమద్, మొహమ్మద్ సమీ, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు పి నర్సింలు బిజీ సందీప్, మర్రి బాల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, వెంకటేశం, మొహమ్మద్ జావిద్, అమిన్ తదితరులు ఉన్నారు.



## ఇళ్ల స్థలాలు లేక పేదలు బాధలు

- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గారికి వినతి పత్రం.



**అశ్వరావుపేట నవంబర్ 23 (ప్రజాక్షేత్రం):**

అశ్వరావుపేట మండల పరిధిలోని వినాయకపురం శివారు ఎర్రగుంటపల్లి గుడిసె వాసులకి ఇళ్ల స్థలాలు కేటాయించాలని వారి మీద పెట్టిన తప్పుడు కేసులు ఎత్తివేయాలని అలాగే మూడు మోటార్ సైకిల్స్ ను వెంటనే గుడిసె వాసులకు ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో స్థానిక శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ జారే ఆదినారాయణ గారిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర నాయకులు కెచల రంగారెడ్డి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము స్థానిక నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ఎర్రగుంట పెల్లి గుడిసేవాసుల సమస్య న్యాయమైందని ఈ సమస్యని త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## ఆర్పీలు సి ఓలు కుంభకాయి డ్వాక్రా మహిళలకు తీరని సమస్య

- పీడీ వెంటనే ఈ సమస్య పై చర్య తీసుకోవాలి
- ఐద్వా మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుజాత



**నిజామాబాద్ నవంబర్:23(ప్రజాక్షేత్రం):**

అమల్‌వాడి బాలాజీ శ్రీనిధి డ్వాక్రా గ్రూప్ సమస్యలపై ఐద్వామహిళ సంఘం ఆధ్వర్యంలో నిజామాబాద్ కలెక్టర్ మెప్మా ఆఫీస్ నందు శని వారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్య దర్శి సుజాత మాట్లాడుతూ గతంలో ఉన్న ఓబీ మెంబర్స్ అధ్యక్షురాలు ఎం జమున క్యాషియర్ పి పద్మ ఆర్,పి మాధవి కార్యదర్శి పద్మ వీరు డబ్బు లు తీసుకుని కట్టట్లేదని ఇప్పుడు ఉన్న పీడీ తప్పుడు సమాచారం ఇవ్వడం జరిగింది.నవచైతన్య సంఘం రమా మహిళా సంఘం,శ్రీ సాయి చైతన్య సంఘం శ్రీ నవ్య ఇలా 13 సంఘాల సభ్యుల నుండి శ్రీనిధి ఇప్పుడు ఉన్న సి ఓ లావణ్య. ప్రస్తుతం ఉన్న సిఓ సవిత మధుప్రియ,ఆర్,పిలు స్వర్ణలత ఆర్,పి కవిత,సరిత జ్యోతి ఆర్,పి స్వర్ణలత,వీరు శ్రీనిధి 13 గ్రూపుల నుండి వసూళ్లు చేస్తూ సభ్యులకు ఓచర్లు ఇవ్వకుండా బ్యాంకు లో కట్ట క పోవడం వల్ల 23 డ్వాక్రా గ్రూపుల మహిళలు డ్వాక్రా గ్రూప్ లోన్స్ రాక పొదుపు డబ్బులు కూడా రానివ్వకుండా అనేక ఇబ్బందులకు గురి చేస్తు న్నారు వీరి పైన ప్రస్తుతం ఉన్న పీడీ ప్రత్యేకమైన దృష్టి పెట్టి వారికి లోన్లు పొదుపు డబ్బులు వచ్చే విధంగా చూడాలని ఐద్వా డిమాండ్ .లేదంటే ఈ సమస్య పరిష్కారం అయ్యేంతవరకు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డ్వాక్రా సంఘాల సభ్యులు శ్రీ సాయి గంగా,శ్రీనవచైతన్య ,తిరుమల, కరుణా మయ,గణేష్ సంగం తదితర సంఘాల నుండి సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ప్రధాని మోడీ భారత దేశ జ్ఞాన సంపద

## - రచయిత సుబ్రమణ్యం




**ఏయు క్యాంపస్, నవంబర్ 23 (ప్రజాక్షేత్రం):**

గ్లోబల్ ఇల్యూమిన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆంధ్రా యూనివర్సిటీ వై వి ఏస్ మూర్తి ఆడిటోరియం లో శనివారం సాయంత్రం పవర్ విత్ ఇన్ పుస్తకం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గ్రంథ రచయిత ఆర్.బాల సుబ్రమణ్యం మాట్లాడుతూ, భారతీయ పరంపర లో భాగంగా తన అనుభవాలతో ఈ పుస్తకం రాశా ను అన్నారు. దేశంలో గాంధీ, పటేల్, రమణ మహర్షి, వంటి మహనీయుల జయంతి చేసి వదిలేస్తారు అన్నారు. ప్రధాని మోడీ వినతి మేరకు జాతీయ కేపాసిటీ కమిషన్ లో సభ్యునిగా చేరాను అని గుర్తు చేశారు. మోడీ 50 ఏళ్లు ప్రజా జీవితంలో వున్నారు. ఆయన గుజరాత్ ముఖ్య మంత్రి, భారత దేశం ప్రధాన మంత్రిగా సేవలు అందిస్తున్నారు అన్నారు. ప్రపంచ దేశాల్లో ప్రజలు మోడీ గురించి తెలుసుకునే విధంగా ఈ పుస్తకం రాశాను అన్నారు. మోడీ ప్రపంచ దేశాలు గర్వించే నాయకుడు అన్నారు. ప్రధాని మోడీ భారత దేశ జ్ఞాన సంపద అన్నారు. నెల రోజుల్లో దేశ, విదేశాలకు ఈ పుస్తకాలు సరఫరా చేశాం అన్నారు. ఇంకా మిలియన్ నాయకుల చరిత్రలు బయటకు రావాలి అన్నారు. రామాయణంలో రాముడు, భరతుడు గుడ్ గవర్నెన్స్ కి చక్కని ఉదాహరణ అన్నారు. చాణక్యుని అర్ధ శాస్త్రం వంటి ప్రసిద్ధి చెందిన గ్రంథాలు భారత్ స్వంతం అని గుర్తు చేశారు. త్వరలోనే ఈ పుస్తకం హిందీ తదితర భాషల్లో ముద్రిస్తాం అన్నారు. స్వల్ప కాలంలోనే ఈ పుస్తకం ఏడో విడత ముద్రణ చేశాం అన్నారు. ఇది తన తొమ్మిదవ పుస్తకం అన్నారు. జాతీయ మెడికల్ కమిషన్ సభ్యుడు డాక్టర్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ, దేశంలో మోడీ నాయకత్వం ఎంతయినా అవసరం అన్నారు. జాతీయ కేపాసిటీ బిల్డింగ్ కమిషన్ లో ముగ్గురు సభ్యుల్లో సుబ్రమణ్యం ఒకరు అని కొనియాడారు. ఆర్ ఎస్ ఎస్ ప్రచారక రవి కుమార్ అయ్యర్ మాట్లాడుతూ, దేశంలో అనేక సమస్యలు వున్నాయి. బాల సుబ్రమణ్యం వంటి వ్యక్తులు నిశ్శబ్ధంగా తమ పని తాము చేసుకుంటారు అని ప్రశంసించారు. సోషల్ మీడియా ద్వారా దేశ ప్రజల మధ్య దూరం తగ్గిపోతుంది అన్నారు. జాతీయ జెండా రూపకర్త తెలుగు వ్యక్తి అన్నారు. వినోబా బా భూదాన ఉద్యమం ప్రారంభించి దేశానికే ఆదర్శంగా నిలిచారు అన్నారు. దృఢ మైన నాయకుడు నరేంద్ర మోడీ అని ప్రశంసించారు. కరోనా సమయంలో భారత్ 98 దేశాలకు ప్రధాని మోడీ ప్రభుత్వం వ్యాక్సిన్ సరఫరా చేసింది అన్నారు. మోడీ ముఖ్య మంత్రి గా వున్న నాటి నుంచి ఏటా దీపావళి నాడు దేశ జవాన్లను కలిసి వేడుకలు జరుపుకుంటారు అని గుర్తు చేశారు. ఆంధ్రా యూనివర్సిటీ ఫైనాన్స్ ఆఫీసర్ సూర్యా రావు మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం పురోగమిస్తోంది అన్నారు. బాల సుబ్రమణ్యం పవర్ విత్ ఇన్ గ్రంథం బాగా రాసారు అని కొనియాడారు. దేశంలో 21 మంది పరం వీర చక్ర వీరులను ఇచ్చిన కుటుబాలు వున్నాయి. రాజకీయాల్లో మంచి వారు వస్తేనే బురద ఇట్టే కడిగేయ వచ్చు చమత్కరించారు. తరువాత అతిథులు, రచయిత కలిసి పవర్ విత్ ఇన్ పుస్తకం ఆవిష్కరించారు.అనంతరం పలువురు అడిగిన ప్రశ్నలకు రచయిత సుబ్రమణ్యం సమాధానం ఇచ్చారు. తొలి రిజిస్ట్రేషన్ చేసుకున్న 20 మందికి ఉచితంగా పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పీ వి ఏన్ మాధవ్, విశాఖ పట్నం జిల్లా అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర, డాక్టర్ ఉదయ్, డాక్టర్ సోమ రాజు, ఆర్ ఎస్ ఎస్ ప్రచారక్ రవి కుమార్ అయ్యర్, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# 'మహిళలు స్వయం సమృద్ధి సాధించాలి'

## - అనకాపల్లి ఎం.పీ



**అనకాపల్లి, నవంబర్ 23(ప్రజాక్షేత్రం):**

మహిళలు వారి కాళ్ల మీద వారు నిలబడే విధంగా స్వయం సమృద్ధి సాధించాలని అనకాపల్లి ఎంపీ డాక్టర్ సీ.ఎం రమేశ్ సూచించారు. శిక్షణ పొందిన 54 మంది మహిళలకు శనివారం అనకాపల్లిలో ఓఎన్జీసీ వారు సి ఎస్ ఆర్ నిధులతో కుట్టుమిషన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన సీ.ఎం రమేష్ పంపిణీ అనంతరం మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభివృద్ధికి అవసరమైన పథకాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.వీటిని మహిళ లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. షేక్ నూర్ భాషా షరీఫ్ అబ్దుల్ కలాం ఎడ్యుకేషన్ సొసైటీ సమక్షంలో జరిగిన ఈ కార్య క్రమానికి ఓఎన్జిసి ప్రతినిధులు చీఫ్ జనరల్ మేనేజర్ ఆర్ఎస్ రామారావు మరియు డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్యాంనాథ్ మరియు కార్పొరేషన్ చైర్మన్లు పీల గోవింద సత్యనారాయణ, మల్ల సురేంద్ర , మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్ ,టీడీపీ సీని యర్ నాయకులు దాడి రత్నాకర్ , బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు , శ్రీరామ్ మూర్తి , పీవీఎస్ఎన్ రాజు మరియు స్థానిక కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శాసన మండల అమీర్ అలీఖాన్ సన్మానం

- సంగారెడ్డి జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు ఎండి ముల్తాని



**సంగారెడ్డి జిల్లా నవంబర్ 23 (ప్రజాక్షేత్రం)**

జహీరాబాద్. తెలంగాణ రాష్ట్ర శాసన మండలి సభ్యులు ఆమెర్ అలీ ఖాన్ ని హైదరాబాద్ లోని వారి స్వగృహానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి బోకెతో సత్కరించిన సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎండి ముల్తానీ. అనంతరం ఎమ్మెల్సీ ఆమెర్ అలీ సంగారెడ్డి డిసిసి ఉపాధ్యక్షుడు ముల్తానీ యోగ క్షేమలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎండి ముల్తానీ రాష్ట్ర శాసన మండలి సభ్యులు ఆమెర్ అలీ ఖాన్ తో పలు కీలకమైన విషయాలను ఆయన దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేయడంతో వారు సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో హాజరవుతానని అన్నారు. కార్యక్రమంలో ఎండి ముల్తానీ, మొహమ్మద్ ఎక్బాల్, మొయిజుద్దీన్, ఎండి అన్వర్, ఎండి రఫియోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దేముల్ ఎస్సై గిరి బదిలీ

**పెద్దేముల్ నవంబర్ 23(ప్రజాక్షేత్రం):**



పెద్దేముల్ ఎస్సై గిరి శనివారం బదిలీపై యాలాల్ పోలీస్ స్టేషన్ వెళ్లారు. ఈ మేరకు బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సుమారుగా తొమ్మిది నెలల కాలం పాటు పెద్దేముల్ మండలానికి విశిష్టమైన సేవలు అందించి, పేద, ధనిక బేధం లేకుండా అందరిని ఒకే కోణంలో చూస్తూ, గొప్ప సేవలు అందించారని పలువురు హర్షం వ్యక్తం చేశారు. అనతి కాలంలోనే ఇసుక మాఫియా లేకుండా కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసి అక్రమ ఇసుక రవాణా పూర్తిగా కట్టడి చేశారని మండల ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏదైనా సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చిన వారితో సంయమానం పాటిస్తూ మర్యాదపూర్వకంగా వ్యవహరించే వారిని కొందరు బాధితులు ఆయన సేవలను గుర్తు చేశారు.

## చేవెళ్లలో బీజేపీ నేతల సంబరాలు




**చేవెళ్ల నవంబర్ 23(ప్రజాక్షేత్రం):**

మహారాష్ట్రలో మహాయుతి కూటమి ఘన విజయం సాధించడంతో రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కెఎస్.రత్నం ఆధ్వర్యంలో చేవెళ్లలో శనివారం బానసంచకాల్చి, నేతలు సంబరాలు చేసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ అమలు కానీ హామీలు ఇచ్చిన కాంగ్రెస్ కూటమిని ప్రజలు తిరస్కరించారని, మరోసారి ఎన్డీఏ కూటమికి ప్రజలు అధికారం కట్టబెట్టారని ఆనందాన్ని వ్యక్తం చేశారు. శంకర్‌పల్లి మండల, మున్సిపల్ నాయకులు పాల్గొన్నారు.

# భాజాపా శ్రేణుల సంబరాలు

**మాక్లూర్ నవంబర్ 23( ప్రజాక్షేత్రం )**



మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలో భాజపా మిత్రపక్షాలు అఖండ విజ యం సాధించడంతో మాక్లూర్ చౌరస్తాలో బాణసంచా పేల్చి మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. భాజపా మండల అధ్యక్షులు సురేష్ నాయక్ మాట్లాడుతూ... దేశానికి మోడీ సారాధ్యమే శరణ్యమని ప్రజలు నిరూపించారన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు అవినీతిపరుల పార్టీ కూటమికి ప్రజలు బుద్ధి చెప్పారన్నారు. భారతీయ జనతా పార్టీకి ఘన విజ యాన్ని అందించిన మహారాష్ట్ర ప్రజలకు ప్రత్యేకంగా కృతజ్ఞ తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య సేవలు మెరుగుపరచాలి

- ఎంపీడీవో వెంకయ్య గౌడ్, స్పెషల్ ఆఫీసర్ సురేష్



**శంకర్ పల్లి నవంబర్ 23 (ప్రజాక్షేత్రం):**

ప్రభుత్వ వైద్య సేవలు మెరుగుపరచాలని శంకర్ పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్, స్పెషల్ ఆఫీసర్ సురేష్ అన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో వైద్య అధికారులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లె ఆసుపత్రులు మెరుగుపరచాలని సూచించారు. పని గంటలలో అందుబాటులో ఉండాలన్నారు. సిజేరియన్స్, సి సెక్షన్ తగ్గించాలి. అన్ని రకాల మందులు వాడాలి. యాంటీబయాటిక్స్ వాడకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో వైద్య అధికారులు, సూపర్వైజర్లు, ఏఎన్ఎం లు పాల్గొన్నారు.

## ప్రియాంక గాంధీకి రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్ శుభాకాంక్షలు

**శంకర్‌పల్లి నవంబర్ 23 (ప్రజాక్షేత్రం):**

వయనాడ్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ 4 లక్షలకు పైగా మెజార్టీతో గెలుపుపొందారు. దీనిపై దేశ వ్యాప్తంగా ప్రియాంకకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు జ్యోతి బీమ్ భరత్ శనివారం ఆమెకు శుభాకాంక్షలు చెప్పారు. వయనాడ్ ప్రజలు రాహుల్ గాంధీకి మించి ప్రియాంక గాంధీకి రికార్డు మెజారిటీ కట్టబెట్టారని, కాంగ్రెస్‌తో పాటు గాంధీ కుటుంబానికి అండగా నిలబడ్డారని హర్షం వ్యక్తం చేశారు.



## దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి



**నస్పూర్, నవంబరు 23(ప్రజాక్షేత్రం):**

దివ్యాంగుల హక్కుల సాధన కోసం శనివారం కలెక్టరేట్ ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టారు. దీక్ష శిబిరంలో దివ్యాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ కోర్ కమిటీ కో చైర్మన్ పెద్దపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ళలో ఐదు శాతం రిజర్వేషన్లను అమలు చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లను కల్పించాలన్నారు. 2016 చట్టాన్ని అమలు చేయాలని, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ర్యాంపులను నిర్మించాల న్నారు. బ్యాక్ లాక్ ఉద్యోగులను భర్తీ, బ్యాంకుల ద్వారా ఉపాధి రుణాలు ఇప్పించాలన్నారు. పెన్షన్లను పెంచాలని డిమాండ్ చేశారు. హక్కుల సాధనకు ఈ నెల 26న చలో హైదరాబాద్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. దీక్షకు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చెన్నూరి సమ్మయ్య మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి సుందిళ్ళ మల్లేష్ మాదిగ మద్దతు ప్రకటించారు. నాయకులు బివి అప్పారావు, రాచర్ల రాజయ్య, ముల్కల్ల రాజజేంద్ర ప్రసాద్, ఇందూరి రమేష్, బండోజు నగేష్, మామిడి రాజశేఖర్, ఇప్ప రేష్, ప్రకాష్, సురేష్, షేక్ రావ్ మల్లేష్, గోపాల్, రామ్ శ్రీనివాస్, లింగమూర్తి, సుశీల అఖిల పాల్గొన్నారు.

## నీలోఫర్ ఆస్పత్రిలో చిన్నారి కిడ్నాప్ కలకలం..



**హైదరాబాద్ నవంబర్ 23 (ప్రజాక్షేత్రం):**

నీలోఫర్ ఆస్పత్రిలో నెల రోజుల పసికందును గుర్తుతెలియని మహిళ కిడ్నాప్ చేయడం కలకలం సృష్టిస్తోంది. జహీరాబాద్‌కు చెందిన హసీనా బేగం, గఫర్ దంపతులకు నెల రోజుల కిందట బాబు జన్మించాడు. చిన్నారి అనారోగ్యానికి గురి కావడంతో తల్లి, అమ్మమ్మ వైద్యం కోసం నీలోఫర్ ఆస్పత్రికి తీసుకువచ్చారు. అయితే చికిత్స కోసం ఎదురుచూస్తున్న వారికి ఆస్పత్రి సిబ్బందినని చెప్పిన ఓ గుర్తుతెలియని మహిళ.. వారి వద్ద నుంచి చిన్నారిని తీసుకుని వెళ్లిపోయింది. అయితే ఎంతకీ ఆమె రాకపోవడంతో వారిద్దరూ ఆస్పత్రి మొత్తం వెతికారు. అయినప్పటికీ మహిళ, చిన్నారి జాడ ఎక్కడా కనిపించలేదు. దీంతో కంగారు పడిన బాధితులు విషయాన్ని ఆస్పత్రి సిబ్బందికి తెలియజేశారు. అందరూ కలిసి వెతికినా చిన్నారి జాడ మాత్రం తెలియరాలేదు. దీంతో బాలుడు కిడ్నాప్‌కు గురయ్యాడని అర్థం చేసుకున్న బాధిత కుటుంబ సభ్యులు నాంపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఆస్పత్రి వద్ద సీసీ కెమెరాలను పరిశీలించేందుకు చర్యలు చేపట్టారు. చిన్నారి కిడ్నాప్‌కు ఆస్పత్రి సెక్యూరిటీ వైఫల్యమే కారణమని బాధిత కుటుంబం ఆరోపిస్తోంది. అయితే ఇటీవల ఆస్పత్రుల నుంచి పురిటిబిడ్డలను ఎత్తుకెళ్తున్న కేసులు తరచూ నమోదు అవుతున్నాయి. ఈ ఘటనలు తీవ్ర సంచలనంగా మారుతున్నాయి. కేటుగాళ్లు కాసుల కోసం కక్కుర్తి పడుతూ చిన్నారుల తల్లిదండ్రులకు గర్భశోకం మిగిలిస్తున్నారు. చిన్నారులను సుదూర ప్రాంతాలకు తీసుకెళ్లి విక్రయిస్తూ డబ్బులు దండుకుంటున్నారు.


## బోరు బావికి తాళం... మహిళల ధర్నా




**చెన్నూరు, నవంబరు 23(ప్రజాక్షేత్రం):**

పట్టణంలోని రజక కాలనీలోని బోరు బావికి మున్సిపల్ అధికారులు తాళం వేయడంతో ఆగ్రహించిన మహిళలు, కాలనీ వాసులు శనివారం మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించారు. కార్యాలయం ఎదుట ఖాళీ బిందెలు, దుస్తులతో ధర్నా నిర్వహించారు. వారు మాట్లాడుతూ రెండు రోజుల క్రితం రజక కాలనీలోని బోరుకు మున్సిపల్ అధికారులు తాళం వేశారని, దీంతో బట్టలు ఉతకడానికి, మంచినీటికి ఇబ్బందులు పడుతున్నామని వాపోయా రు. మున్సిపల్ అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బోరుబావికి తాళం వేస్తే నీటి కోసం ఎక్కడ కు వెళ్లాలని ప్రశ్నించారు. స్పందించిన మున్సిపల్ అధికారులు బోరు బావికి వేసిన తాళం తీస్తామని పేర్కొనడంతో ధర్నాను విరమించారు. అక్కడ రెండు వర్గాల మధ్య ఏర్పడుతున్న తగాదాల వల్లనే బోరుబావికి వేరే వర్గం వారు తాళం వేశారని మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ ఒకప్రకటనలో తెలిపారు.

## శ్రీ చైతన్య కాలేజీలో విద్యార్థి ఆత్మహత్య




**మియాపూర్ నవంబర్ 23 (ప్రజాక్షేత్రం):**

షాద్ నగర్ కు చెందిన కౌశిక్ రాఘవ (17) హైదరాబాద్ మియాపూర్‌లోని శ్రీ చైతన్య జూనియర్ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఈ క్రమంలోనే అతడే హాస్టల్ గదిలో శుక్రవారం అర్ధరాత్రి ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. విద్యార్థి ఆత్మహత్యను కళాశాల యాజమాన్యం గోప్యంగా ఉంచినట్లు తెలుస్తోంది. విషయం తెలుసుకున్న విద్యార్థి తల్లిదండ్రులు, బంధువులు కాలేజీ వద్దకు చేరుకుని ఆందోళనకు దిగారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# విశ్వర్షి వాసిలి వ్మాయ వరివస్య జీవితం - సాహిత్యం

**హైదరాబాద్, ప్రజాక్షేత్రం:**



"విశ్వర్షి వాసిలి విశిష్ట యౌగిక విశ్వకవి. విశ్వజనీనమైన సాహిత్య రచన కొద్దిమందికే సాధ్యం. అందునా విశ్వకవి కావడం చాల అరుదైన విషయం. డా. వాసిలి వసంతకుమార్ గారు ఈ ఆధునిక కాలంలో, మానవ నాగరికతలు విభిన్న దృక్పథాలుగా, ధోరణులుగా మారిపోతున్న ఈ సమయంలో, సరళమైన తెలుగు భాషలో, సామాన్యునికి సహితం అవగాహన అయ్యే రీతిలో ఆధ్యాత్మిక సాహిత్యం, అందునా యౌగిక, తాత్త్విక సంబంధ విషయాలు వ్రాయడం సాహసోపేతమైన ఆలోచన, కృషి. మానవ అంతరంగం నుండి, వ్యక్తి వికాసం వరకూ ఎంతో ఆసక్తిదాయకంగా చదివించే విషయాలను పద్యంలోనైనా, గద్యంలోనైనా వారి కలం కవితాత్మకంగా, లయాత్మకంగా, పరిపుష్ట విషయ సమగ్రతతో ఆవిష్కరించటం అద్భుత విశేషం ... మాకెంతో హర్షణీయం." అంటూ మన పీఠాధిపతి డా. ఉమర్ ఆలీ షా వారి అభినందనలను అందుకున్న "విశ్వర్షి వాసిలి"గారు నిజానికి పెద్దగా పరిచయం చేయాల్సిన అవసరంలేని బహుముఖీన వ్యక్తి, బహుళ గ్రంథకర్త, సంపాదకులు. తమదైన ముద్ర ఉన్న సాహిత్యస్రష్ట. వారం, వారం తెలుగు పత్రికలలో కనిపించే పత్రికా రచయిత. మాస్టర్ యోగాశ్రమం, యోగాలయ, విశ్వర్షి ఫౌండేషన్ సంస్థల ద్వారా వేలమంది యోగసాధకులకు మార్గదర్శిగా ఉన్న మాస్టర్ సి.వి.వి యోగమార్గ గురువు. గత ఇరవై ఏళ్లుగా ఏదో ఒక పత్రికలో ఆదివారం వీరి రచన కనిపించని సందర్భం లేదంటే అతిశయోక్తి కాదు. 'విశ్వగీత', 'మూడోకన్ను' కాలమ్స్ తో ఆంధ్రప్రభ, 'విను నా మాట', 'వినదగు' 'వాసిలి వాకిలి', 'యువ', 'వ్యక్తిత్వం' కాలమ్స్ తో ఆంధ్రభూమి, 'చింతన' మొదలైన కాలమ్స్ తో ఆంధ్రజ్యోతి, సాక్షి పాఠకులకు గత ఇరవై ఏళ్లుగా చిరపరిచితులు. వారి వ్యక్తిత్వవికాస వ్యాసాలు, తాత్విక వ్యాసాలు, యోగ వ్యాసాలు, సాహిత్య వ్యాసాలు మనందరికీ తెలుసు. విశ్వర్షి వాసిలి డిగ్రీ చదువుతుండగానే 'చిత్ర ప్రగతి' అనే సినిమా పక్షపత్రికకు సంపాదకులు. ఆ తర్వాత 'యోగ మార్గం', 'యోగద ర్శిని' అనే యోగపత్రికలకు పుష్కర కాలంపాటు సంపాదకులు. ఇక సాహిత్య ప్రపంచానికి, తెలుగు పరిశోధకులకు వారి 'తెలుగు పరిశోధన' పత్రిక, అందులో వారు రాసిన రీసెర్చ్ మెథడాలజీ వ్యాసాలు ఎంతగానో ఉపయుక్తాలు. అయిదేళ్లు 'ఉషోదయం' దినపత్రికకు సహాయసంపాదకులు కూడా. సీనియర్ సిటిజన్స్ పత్రిక అయిన 'ఆవలితీరం' పత్రికకు గత ఏడేళ్లుగా సంపాదకులు. డా. వాసిలి వసంతకుమార్ పుట్టింది జులై 10, 1956న గోదావరీ తీరం నిడదవోలు పట్టణ సమీప సమిశ్రగూడెం గ్రామాన. జన్మించారు. తండ్రి ప్రముఖ సాహితీవేత్త, మాస్టర్ సి.వి.వి యోగమార్గ మహాగురువు శ్రీశార్వరి. తల్లి శ్రీమతి యామినీ దేవి గార్లు. బి.ఏ. దాకా వాసిలి వారి విద్యాభ్యాసం ఆంగ్లమాధ్యమంలో సాగింది. మద్రాస్ విశ్వవిద్యాలయం 1976లో తొలిగా ఎం.ఏ. తెలుగును ప్రవేశపెట్టడంతో విశ్వవిద్యాలయ శాఖ తొలి బ్యాచ్ విద్యార్థిగా సాహిత్య ప్రపంచంలోకి అడుగేసారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి "తెలుగు నవల : అస్తిత్వ తాత్వికత"పై డాక్టరేట్ డిగ్రీ నీ పొందారు. 1978 లో స్నాతకోత్తర విద్యను పూర్తి చేసుకుని హైదరాబాద్ చైతన్య కళాశాలలో లెక్చరర్ గా చేరారు. ఆ తర్వాత "అవేర్" సంస్థలో ప్రాజెక్ట్ ఆఫీసర్ గా రెండేళ్లు బాధ్యతలు నిర్వహించారు. అమెరికాలోను అయిదేళ్లు పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ గా ఉద్యోగం చేసారు. ఆ తర్వాత హైదరాబాద్ లోని మాగ్నా ఇన్ఫోటెక్ లో మేనేజర్ గా బాధ్యతలు నిర్వహించారు. వాసిలి తమ షష్టిపూర్తి వరకు డా. వాసిలి వసంతకుమార్ గానే ప్రసిద్ధులు. గత ఏడేళ్లుగా 'విశ్వర్షి వాసిలి'గా తమ రచనా వ్యాసంగం కొనసాగిస్తున్నారు. మద్రాస్ విశ్వవిద్యాలయ తెలుగు శాఖ తొలి బ్యాచ్ విద్యార్థి అయిన వాసిలి వారు తెలుగులో తొలి యౌగిక కావ్యం కాగా ఆయన అంటాడు. "నేను" కావ్యకర్తగా సాహిత్య చరిత్ర కెక్కటం అపూర్వం. "నేను" కావ్యాన్ని ఆవిష్కరించిన మద్రాస్ విశ్వవిద్యాలయమే అక్కడి పరిశోధక విద్యార్థికి "నేను"పై ఎం.ఫిల్. సిద్ధాంతపత్ర సమర్పణకు అవకాశమిచ్చి ఏడాదిలోనే ఎం.ఫిల్. పట్టాను ఇవ్వటం వాసిలివారికి లభించిన అద్భుత సన్మానం. ఇక ఈ "నేను" యౌగికకావ్యం "నాను" కావ్యంగాను, "56 ఆత్మదర్శనాలు" "56 ఆత్మదర్శనగళు"గాను కన్నడంలోకి అనువదింపబడి ప్రచురణ దిశలో ఉన్నాయి. "నేను" యౌగికకావ్యం "మై..."గా హిందీలోకి అనూవాదితమై త్వరలో విడుదల కానుంది. ఈ "నేను" కావ్యం ఆంగ్లంలోకి సైతం అనువదింపబడుతోంది. డా. వాసిలి వ్యక్తిత్వ వికాసంపై అనేక రచనలు చేసారు. "ది విన్నర్ : గెలవాలి గెలిపించాలి", "సిగ్గుపడితే సక్సెస్ రాదు", "టైం ఫర్ సక్సెస్", "ఒత్తిడి ఇక లేనట్లే" అనే పుస్తకాలతో పాటు "పెళ్లి మైనస్ పెటాకులు", "లైఫ్ ఈజ్ ఎమోషనల్ : అయినా గెలవాల్సిందే" అనే రచనలు ఇప్పటికే అనేక ముద్రణలు పొందాయి. "ది విన్నర్ : గెలవాలి! గెలిపించాలి!!" ఆంగ్లంలో "%ఔఱఅఅవతీ : ఔఱఅ ఖఅఎ ఘ్రఎవ ఔఱఅఅవతీం%"గా ఆంగ్లంలో వెలువడింది. డా. వాసిలివారి "మనసును గెలవాలి", "మనకే తెలీని మన రహస్యాలు" మనోవైజ్ఞానిక రచనలుగా పేరుపొందాయి. "మనకే తెలీని మన రహస్యాలు" పుస్తకం "నమగే తెలియద నమ్మ రహస్యగళు"గా కన్నడంలోకి అనువదింపబడి ముద్రణలో ఉంది. ఇక దాదాపు మూడేళ్ల పాటు ఆంధ్రభూమి దినపత్రికకు వారం వారం రాసిన వ్యాసాలు "కొత్తకోణంలో గీతారహస్యాలు" పేరిట ఇప్పటికే "జీవనగీత"గాను, "ఆత్మగీత"గాను గ్రంథాలుగా వచ్చి భగవద్గీతపై కొత్త వెలుగులను ప్రసరిస్తున్నాయి. త్వరలో మూడు నాలుగు భాగాలైన "నాయక గీత", "యౌగికగీత"లు వెలువడనున్నాయి. యోగ సాహిత్యంగానూ వాసిలివారు అనేక గ్రంథాలు వెలువరించారు. వారి "77 సాధనా రహస్యాలు" గ్రంథం ఇప్పటికే అయిదుమార్లు ముద్రితం కావటమే కాక కన్నడ భాషలోకి "77 సాధనా రహస్యగళు"గా అనువదింపబడి మొదటిముద్రణ ప్రతులు అయిపోవటంతో రెండవ ముద్రణలో ఉంది. వీరి "56 ఆత్మదర్శనాలు", "అతీంద్రియ రహస్యాలు : బ్లవట్స్కీ" తాత్విక రచనలు నాలుగుమార్లు పునర్ముద్రణలు పొందాయి. "యోగలయ", "ప్రజ్ఞాన రహస్యాలు", "మానవ తత్వ దర్శనాలు" యోగ సాహిత్యంలో ప్రత్యేకస్థానాన్ని సంపాదించుకోవటమే కాక పునర్ముద్రణ పొందిన గ్రంథాలు కూడా. వాసిలివారు వారి తండ్రి శార్వరిగారి జీవిత చరిత్రను "మాస్టర్ శార్వరి : మిషన్ అండ్ విజన్" పేరిట గ్రంథస్థం చేశారు. ఇవికాక వాసిలివారు సంపాదకత్వం వహించిన "శార్వరీయ యోగం", "అరవై వసంతాల శార్వరి", "అరవై వసంతాల యామిని", "క్షేత్రదర్శిని", "యోగానుభవాలు", "స్పందన" వంటి సంకలనాలు అనేకం ఉన్నాయి. మాస్టర్ యోగాశ్రమం ప్రచురించిన వందల గ్రంథాలకు వాసిలివారు సంపాదకులు. విశ్వర్షి వాసిలి వారు తొలుతగా రాసిన పుస్తకాలు "అధ్యయన సాహితి', "ఆధ్యాత్మిక జీవితం : అస్తిత్వ దృక్పథం" అన్న పుస్తకాలను జ్ఞానపీఠ అవార్డు గ్రహీత ఆచార్య సి. నారాయణ రెడ్డి గారు 1985 లో ఆవిష్కరించారు. ఈ ఏడాది వీరి కొత్త పుస్తకాలు "మాస్టరిజమ్ : ఖగోళ రహస్యాలు", "మూడో కన్ను : మృత్యు, కర్మ, జన్మ రహస్యాలు" తాత్విక రచనలుగానుబీ "దిక్సూచి", "లోనారసి" సాహిత్య రచనలుగానుబీ "జీవసంహిత", "ఏడో ఋతువు" వచన కవితా సంపుటాలుగానుబీ "స్వీట్ సిక్స్టీ" "యూత్ సైకాలజీ" మార్గదర్శక గ్రంథాలుగాను రానున్నాయి. 1985 నుండి 2005 వరకు వాసిలి వసంతకుమార్ గారు తమ కలాన్ని పక్కన పెట్టారు. అయినా గత రెండు దశాబ్దాలుగా వారి సాహిత్య వ్యవసాయం పదహారు పువ్వులు అరవై పుస్తక ఫలాలుగా సాగుతోంది. వేయి వ్యాసాలుగా వివిధ వర్గాలవారిని అలరిస్తూ వస్తోంది. విశ్వర్షి వాసిలి వారిని మద్రాసు విశ్వవిద్యాలయం "జీవిత సాఫల్య పురస్కారం"తోను, "అక్షరయోగి" గాను సత్కరించింది. గత ఏడాది విశ్వర్షి వాసిలి వారి అన్ని రచనలపై "విశ్వర్షి వాసిలి సాహిత్యం – వ్యక్తిత్వం – యౌగికతత్త్వం" పేరిట అరవై మంది పత్ర సమర్పకులతో రెండు రోజుల అంతర్జాతీయ సదస్సులను నిర్వహించింది. మూడు వందల పుటలతో ఒక ప్రత్యేక సంచికను ఆవిష్కరించింది. విశ్వర్షి 'యోగాలయ' గురించి

### విశ్వర్షి వాసిలి నిర్వహించే సంస్థలు :

1. యోగాలయ పరిశోధన కేంద్రం.

మన మానవ జన్మ ఒక పరిశోధనా కేంద్రం. అణువుగా నైనా, ఆత్మగానైనా ఈవిశ్వావరణలో మన జీవితం ఒక పరిశోధన అంశం. కాబట్టి మానవుడు పుస్తకాల పుటలలో దూరినా, మనుషుల మనసులలో దూరినా, ఆత్మలలో దూరినా అతని వ్యక్తిత్వంలో గానీ, వర్తనంలో గానీ మార్పు రావాలి. కాబట్టి దానికి అవసరమైన ప్ర'యోగ'శాలగా ఈ కేంద్రం యోగ-తత్వ శాస్త్రాలకు, మూర్తిమత్వ వ్యక్తిమత్వాలకు చెందిన సాహిత్యానికి, మనో విజ్ఞాన శాస్త్ర అంశాలకు, సామాజిక శాస్త్రానికి, యోగ-ధ్యాన విషయాలకు కేంద్రంగాను, ఒక పుస్తక భాండాగారంగాను ఉండి పలు రంగాల వారికి ఉపయుక్తమవుతోంది. 2. యోగాలయ పురా సంపద కేంద్రంఅమూల్యం అనిపించే మూల సంపద మన వద్ద లేకున్నా, ఎక్కడో ఉన్న ఆ మూల సంపదను ప్రతిబింబంగాను, ప్రతిరూపంగాను మన దగ్గర ఉంచాలి. అనే ఆశయంతో వాటిని సేకరించి ఇక్కడ భద్రపరచటం జరుగుతోంది. 3. యోగాలయ సంక్షేమ కేంద్రంనేను నుండి మన దాకా ప్రయాణిస్తూ అందరూ బాగుండాలి. అనే సంకల్పం తో ఒక మాట చాలు చేతగా రూపాంతరం చెందడానికి, అవసరాలు తీర్చడానికి అన్న లక్ష్యంతో ఈ కేంద్రం సేవలను అందిస్తోంది. 4. యోగలయ కౌన్సిలింగ్ కేంద్రంఒక మంచి మాట చాలు జీవిత గమనాన్ని మార్చడానికి ... ఒక అనునయ వాక్యం చాలు స్వాంతన పొందడానికి, ఒక చేతి స్పర్శ చాలు ఉపశమనం చెందడానికి, ఒక గెలుపు సూత్రం చాలు విజయ పంథాను అనుసరించడానికి, అంతరంగాన్ని మేల్కొల్పగలిగితే చాలు జ్ఞాన మగ్న కావడానికి అనే విషయాలకు మార్గదర్శకంగా ఈ కేంద్రం పని చేస్తుంది. 5. యోగాలయ మాధ్యమ కేంద్రంఅక్షర మాధ్యమం నుండి శ్రవణ, దృశ్య మాధ్యమం దాటి ప్రవహించే మనస్సుకు ఒక ప్రధాన మాధ్యమం ధ్యానం. అనేక ధ్యాన ప్రక్రియలను పుస్తకాలు, ఆడియోలు, వీడియోలు ద్వారా ఈ కేంద్రం అందిస్తున్నది. ప్రతీ రోజూ ఉదయ, సాయంకాలాలు అంతర్జాలం ద్వారా యోగ సాధనా తరగతులను నిర్వహిస్తున్నారు.

### విశ్వర్షి వ్మాయం యౌగిక వ్మాయం

1. యోగలయ 2. 77 సాధనా రహస్యాలు 3. 56 ఆత్మదర్శనాలు 4. అతీంద్రియ రహస్యాలు : బ్లవట్స్కీ 5. మాస్టర్ శార్వరి మిషన్ %ద% విజన్ 6. మాస్టరిజం : ప్రజ్ఞాన రహస్యాలు 7. మాస్టరిజం : ఖగోళ రహస్యాలు 8. మాస్టరిజం : యౌగిక రహస్యాలు (ముద్రణలో)9. మాస్టరిజం : మృత్యు, కర్మ, జన్మ రహస్యాలు 10. ఆధ్యాత్మిక ప్రసంగ లహరి11. ఆధ్యాత్మిక జీవనతత్వం : అస్తిత్వ దృక్పథం కావ్య వ్మాయం 12. నేను : యౌగిక కావ్యం 13.జీవన సంహిత (కవితాత్మికలు) 14. ఏడవ ఋతువు (వర్తమాన వచన కవితలు) పరిశోధనా వ్మాయం 15. జీవనగీత (కొత్తకోణంలో గీతారహస్యాలు 1) 16. ఆత్మగీత (కొత్తకోణంలో గీతారహస్యాలు 2) 17. నాయకగీత (కొత్తకోణంలో గీతారహస్యాలు 3) 18. యౌగికగీత (కొత్తకోణంలో గీతారహస్యాలు 4) 19. అస్తిత్వ తాత్వికత 20. తెలుగు నవల : అస్తిత్వాత్మక నాయకులు వ్యక్తిత్వ వికాస వ్మాయం 21. ది విన్నర్ : గెలవాలి! గెలిపించాలి!!22. సిగ్గుపడితే సక్సెస్ రాదు 23. టైమ్ ఫర్ సక్సెస్ 24. ఎమోషనల్ అయినా గెలవాల్సిందే! 25. ఒత్తిడి ఇకలేనట్లే! మనో వికాస వ్మాయం 26. మనసును గెలవాలి! 27. పెళ్లి : ఒక బ్రతుకు పుస్తకం 28. టీనేజ్ సైకాలజీ : స్వీట్ సిక్స్టీన్29. స్వీట్ సిక్స్టీ : వృద్ధత్వ వెలుగులు తాత్విక వ్మాయం 30. మనకే తెలీని మన రహస్యాలు 31. మానవ తత్వదర్శనాలు తాత్విక వ్మాయం32. అధ్యయన సాహితి 33. సాహిత్య ప్రసంగ కౌముది. 34. దృక్సూచి (వాసిలి రచనలపై సమీక్షలు) 35. లోనారసి (వాసిలి చేసిన సమీక్షలు) 36. మున్నుడి (ముందు మాటలు)సంపాదక వ్మాయం పత్రికలు -37. తెలుగు పరిశోధన (త్రైమాసిక)38. యోగ మార్గం (త్రైమాసిక)39. చిత్రప్రగతి (పక్ష పత్రిక)40. ఆవలి తీరం (మాస పత్రిక) పుస్తకాలు - 41. అరవై వసంతాల శార్వరి 42. అరవై వసంతాల యామిని43. శార్వరీయ యోగం44. స్పందన 45. యోగానుభవాలు అనువాద వ్మాయం కన్నడం -46. 77 సాధనా రహస్యగళు 47. నమగె తెలియద నమ రహస్యగళు 48. నాను (యౌగికకావ్య) 49. 56 ఆత్మదర్శనగళు (ముద్రణలో)50. జీవన సంహిత (ముద్రణలో) హిందీ -51. మై (యౌగికకావ్య) ఇంగ్లీష్52. %ఔఱఅఅవతీ : ఔఱఅ ఖఅఎ ఘ్రఎవ ఔఱఅఅవతీం53. 77 ూవఛతీవ్ం శీట రాజూఱతీఛ్ఋశ్రీఛ్ఎ %ప్రక్రియా వ్మాయం54. మోహనాంగి (చారిత్రక నాటిక)55. ఆకాశవాణి నాటికలు, కథలు56. ఆకాశవాణి సాహిత్య వ్యాసాలు, సమీక్షలు57. వాసిలి ప్రసారిత కవిత్వం 58. వాసిలి కథలు, గల్పికలు సదస్సుల వ్మాయం 59. విశ్వర్షి వాసిలి సాహిత్యం, వ్యక్తిత్వం యౌగికతత్త్వం (మద్రాసు విశ్వవిద్యాలయ అంతర్జాతీయ సదస్సు పత్రాల సంకలనం) 60. తొలి తెలుగు యౌగికకావ్యం "నేను" (సప్తపథ సదస్సుల సమాలోచనా పత్రాలు) 61. విశ్వర్షి వాసిలి అక్షరాక్షర ప్రస్థానం (116 అంతర్జాతీయ సదస్సు పత్రాల సంకలనం) తెలుగు సాహిత్యంలో తొలి యౌగిక కావ్యం "నేను" కావ్యకర్తగా విశ్వర్షి వాసిలి 'అక్షరయోగి'గాను, 'విశ్వకవి'గాను ప్రఖ్యాతులు. వారి సిద్ధాంతాలు సుబోధకాలు ... వారి మార్గాలు ప్రత్యేకాలు ... వారి దృక్పథాలు ఆలోచనీయాలు ... వారి దృక్కోణాలు విభిన్నాలు ... వారి అడుగులు అనుసరణీయాలు ... వారి చూపులు అంతరంగాన్ని తడుముతాయి ... వారి మాటలు హృదయాన్ని తడుపుతాయి ... వారి చేతలు ఊరడిస్తాయి. ఇలా వారి వ్యక్తిత్వం వ్యక్తిమత్వంగా ప్రభావం చూపుతూ వారిని అనుసరించేలా చేస్తుంది. వారే మన విశ్వర్షి. ఇంటి పేరు వాసిలి. ఇంట పెట్టిన పేరు వసంతకుమార్. సాహిత్య ప్రపంచానికి , 60 పైచిలుకు పుస్తకాలతో రచయిత డా. వాసిలి వసంతకుమార్ గా అయిదు దశాబ్దాలుగా చిరపరిచితులు. పాత్రికేయ రంగంలో కాలమిస్ట్ డా. వాసిలిగా, విశ్వర్షి వాసిలిగా గత ఇరవై ఏళ్లుగా పాఠకులకు పరిచితులు. పత్రికల సంపాదకునిగా అనుభవజ్ఞులు. యాభై ఏళ్లుగా యోగ సాధకులు. మాస్టర్ యోగమార్గంలో గురువులు. తెలుగులో స్నాతకోత్తర పట్టాను అందుకున్న మద్రాసు విశ్వవిద్యాలయంనుండే 'అక్షరయోగి' బిరుదును, జీవన సాఫల్య పురస్కారాన్ని అందుకున్నవారు. మద్రాసు విశ్వవిద్యాలయం తెలుగు శాఖ తమ తొలి స్నాతకోత్తర విద్యార్థి అయిన విశ్వర్షి వాసిలి వారి సమగ్ర సాహిత్యంపై రెండు రోజుల అంతర్జాతీయ సదస్సులను నిర్వహించి తమ విద్యార్థిని సన్మానించుకుంటూ తమను తాము సన్మానించుకుంది. ఇప్పుడు విశ్వర్షి వాసిలివారి వ్మాయ వరివస్యను రెండురోజుల అంతర్జాతీయ సదస్సులతో మీ ముందుకు తెచ్చేందుకు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, మద్రాసు విశ్వవిద్యాలయం, ఎస్.కె.వి.పి.-డా.కె.ఎస్.రాజు కళాశాల పూనుకుని నవంబర్ 27, 28 తేదీల్లో నిర్వహించనున్న సదస్సులకు మిమ్మల్ని సాదరంగా ఆహ్వానిస్తున్నారు. (ఇంక వుంది.)డా.జి భాస్కర్ యాదవ్. అధ్యక్షులు- తెలుగు శాఖ. ఏ.వీ కళాశాల హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయం.



# దివ్యాంగులకు క్షమాపణ చెప్పాలి

## - కలెక్టరేట్ ముందు దివ్యాంగుల ధర్నా

**గద్వాల న్యూటౌన్, నవంబరు 23 (ప్రజాక్షేత్రం):**



దివ్యాంగులను మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తక్షణమే క్షమాపణ చెప్పాలని దివ్యాంగులు అన్నారు. శనివారం కలెక్టరేట్ ముందు ఏర్పాటు చేసిన దివ్యాంగుల ధర్నాకు అఖిలపక్ష నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుల కుర్వ పల్లయ్య, నాగర్‌దొడ్డి వెంకట్రాములు మాట్లాడుతూ 11 నెలలుగా దివ్యాంగులకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు. దివ్యాంగులను ఆదుకున్న ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. గ్యారెంటీల పేరుతో పింఛన్ రూ.ఆరు వేలకు పెంచుతామని, దివ్యాంగ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు పట్టించుకోవడం లేదన్నారు. అనంతరం కలెక్టరేట్ ఏవో వీరభద్ర ప్పకు వినతి పత్రం అందజేశారు. నాయకులు అతికూర్ రహమాన్, రంజిత్, టవర్ మగ్బూల్, ఎమ్మార్పీస్ నాయకులు, దివ్యాంగులు ఉన్నారు.